



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 279 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 27 జూన్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## కర్నూలు జిల్లాలో రిలయన్స్ భారీ ప్లాంట్

- రూ.1622 కోట్లతో కూల్ డ్రింక్స్ తయారీ!
- కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రిలయన్స్ పరిశ్రమ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం ఆమోదం
- శీతలపానీయాలు, జ్యూస్‌ల తయారీ యూనిట్
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 1200 మంది స్థానికులకు ఉపాధి
- 80 ఎకరాల భూమి కేటాయించిన ఏపీ ప్రభుత్వం




## సింధు జలాల కోసం పాక్ విన్నపాలు

- భారత్ వైఖరిలో మార్పు ఉండబోదన్న సీఆర్ పాటిల్
- సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన భారత్
- నీటికి కటకటలాడుతున్న పాక్
- సింధు జలాల ఒప్పందం పునరుద్ధరించాలంటూ భారత్ లకు లేఖలు
- పాక్ ఎన్ని లేఖలు రాసినా పట్టించుకోబోమన్న సీఆర్ పాటిల్




## అంతరిక్షంలోకి దూసుకెళ్లిన శుభాంశు శుక్లా

- ఐఎస్ఎస్ నుంచి భారత్‌కు ప్రత్యేక సందేశం!
- యాక్సియం-4 మిషన్‌లో ఐఎస్ఎస్‌కు చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా
- 28 గంటల ప్రయాణం అనంతరం అంతరిక్ష కేంద్రంలోకి అడుగు
- అంతరిక్షంలోకి వెళ్లిన 634వ వ్యక్తిగా శుభాంశు ఘనత
- ఐఎస్ఎస్ నుంచి భారతీయులకు శుభాకాంక్షలు, అనుభవాల వెల్లడి





## తిరుమల నేపథ్యంలో
# గేమింగ్ యాప్


- స్పందించిన టీటీడీ
- తిరుమల యాత్రపై రోబ్లాక్స్ సంస్థ రూపొందించిన గేమింగ్ యాప్‌పై దుమారం
- భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ ఆన్‌లైన్‌లో వసూళ్లు చేస్తున్నారని ఆరోపణ
- జనసేన నేత కిరణ్ రాయల్ తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుకు ఫిర్యాదు
- యాప్‌లో తిరుమల ప్రయాణం, దర్శనం దృశ్యాల వినియోగం
- విజిలెన్స్ విచారణకు టీటీడీ ఛైర్మన్ ఆదేశం
- కఠిన చర్యలు తప్పవని బీఆర్ నాయుడు హెచ్చరిక

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి యాత్రను ఆధారంగా చేసుకుని రూపొందించిన ఒక గేమింగ్ యాప్‌పై తీవ్ర వివాదం చెలరేగింది. రోబ్లాక్స్ అనే కంపెనీ, భక్తుల మనోభావాలతో ఆడుకుంటూ, తిరుమల యాత్రను అనుకరించేలా ఒక గేమింగ్ యాప్‌ను సృష్టించిందని, దీని ద్వారా మోసాలకు పాల్పడుతోందని జనసేన నేత - మిగతా3లో

# గంజాయిపై ప్రత్యేక నిఘా

- డ్రగ్స్‌పై యుద్ధం... ఎవరు అడ్డొచ్చినా తొక్కుకుంటూ పోతాం
- గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటిస్తున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడి
- గత ప్రభుత్వం గంజాయి కట్టడిలో విఫలమైందని విమర్శ
- 'ఈగల్' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా గంజాయిపై ప్రత్యేక నిఘా
- 26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్, పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌ల ఏర్పాటు
- మద్యం ఆదాయంలో 2 శాతం డ్రగ్స్ నిర్మూలనకు కేటాయింపు
- గంజాయి బ్యాచ్‌కు సహకరించిన వారికి గుణపాఠం తప్పదని హెచ్చరిక



విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్

రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వీటిపై యుద్ధం ప్రకటిస్తున్నామని, ఈ పోరాటంలో ఎవరు అడ్డువచ్చినా ఉపేక్షించేది లేదని, వారిని తొక్కుకుంటూ ముందుకెళతామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో గంజాయి నియంత్రణ పూర్తిగా గాలికొదిలేశారని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడినందుకు టీడీపీ కార్యాలయంపై దాడులు చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా గురువారం నాడు గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతతో జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. "రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ముఠా కక్షలకు తావులేదు. రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అణచివేసింది తెలుగుదేశం పార్టీయే. మతసామరస్యాన్ని కాపాడతాం, విద్వేషాలు రెచ్చగొట్టేవారిని ఉపేక్షించం. గంజాయి బ్యాచ్‌కు అండగా నిలిచిన వారికి తగిన - మిగతా3లో



వాయవ్య బంగాళాఖాతంలో
# అల్పపీడనం

- ఏపీకి వర్ష సూచన
- ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలకు సమీపంలో కేంద్రీకృతం
- శుక్రవారం నుంచి ఏపీలోని అన్ని జిల్లాల్లో వర్షాలు
- నాలుగు రోజుల పాటు పిడుగులు, ఈదురుగాలులతో కూడిన వానలు
- గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ సూచన

## ఈసీ కీలక నిర్ణయం.. 345 రాజకీయ పార్టీలపై కొరడా

- 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు
- ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయి




## బాబూ.. 9,000 కోట్ల అప్పు కోసం..
# 1,91,000 కోట్ల గనుల తాకట్టు

- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్
- 'చంద్రబాబు ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదు
- చంద్రబాబు సర్కార్ అడ్డగోలుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోంది
- ఏపీఎండీసీ ద్వారా మళ్ళీ నిన్న కూడా బాండ్లు జారీ చేశారు
- రూ. 5,526 కోట్లను బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారు



విశ్వం వాయిస్ న్యూస్ తాడేపల్లి

ఏపీలో చంద్రబాబు సర్కార్ మరోసారి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ అప్పులు చేయడంపై వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు ఏపీఎండీసీ ద్వారా మళ్ళీ నిన్న కూడా బాండ్లు జారీ చేశారు.. 5,526 కోట్లను బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారని తెలిపారు. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తుందో చంద్రబాబు చెప్పాలి? అని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ - మిగతా3లో



ఏపీలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై
## ప్రత్యేక దృష్టి

- భోగాపురం విమానాశ్రయం పనులు 78శాతం పూర్తయ్యాయి
- ప్రతి 50 కిలోమీటర్లకు షిప్పింగ్ బోట్లు ఏర్పాటు చేశామని వెల్లడి
- రూ.595 కోట్లతో విజయవాడ విమానాశ్రయాన్ని కూడా అన్నిస్థాయిల్లో అభివృద్ధి చేస్తాం




# కర్నూలు జిల్లాలో రిలయన్స్ భారీ ప్లాంట్

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కర్నూలు జిల్లా సమీపంలో భారీ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ సంస్థకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.1622 కోట్ల పెట్టుబడితో పాటు, స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి. వివరాల్లోకి వెళితే, శీతలపానీయాలు, పండ్ల రసాలు, మరియు డ్రింకింగ్ వాటర్ తయారీకి సంబంధించిన పరిశ్రమను స్థాపించేందుకు రిలయన్స్ సంస్థ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించినట్లు తెలుస్తోంది. ఈ పరిశ్రమను కర్నూలు సమీపంలోని ఓర్వకల్లు వద్ద ఉన్న




ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఏపీఐఐసీ)కు చెందిన ల్యాండ్ బ్యాంక్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఎకరా రూ.30 లక్షల చొప్పున మొత్తం 80 ఎకరాల భూమిని రిలయన్స్ సంస్థకు ప్రభుత్వం కేటాయించింది. అంతేకాకుండా, రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 ప్రకారం అవసరమైన ప్రోత్సాహకాలను కూడా అందజేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పరిశ్రమ ఏర్పాటు వల్ల స్థానికంగా సుమారు 1200 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. రాబోయే ఏడాది డిసెంబర్ నెలకల్లా ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభించాలని రిలయన్స్ సంస్థను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా ఏపీఐఐసీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌కు పరిశ్రమలు, వాణిజ్య విభాగం కార్యదర్శి చిరంజీవి చౌదరి ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిణామం రాయలసీమ ప్రాంత పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## బాబూ.. 9,000 కోట్ల అప్పు కోసం..
## 1,91,000 కోట్ల గనుల తాకట్టు

-మొదటిపేజీ తరువాయి

వేదికగా.. 'చంద్రబాబు ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదు. చంద్రబాబు సర్కార్ అడ్డగోలుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోంది. ఏపీఎండీసీ ద్వారా మళ్ళీ నిన్న కూడా బాండ్లు జారీ చేశారు. రూ. 5,526 కోట్లను బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారు. గతంలోనే ఈ రాజ్యాంగ ఉల్లంఘనపై హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అయినప్పటికీ ఏపీఎండీసీ ద్వారా మళ్ళీ అప్పులు చేశారు. రానున్న రోజుల్లో మళ్ళీ మళ్ళీ ఏపీఎండీసీ ద్వారా అప్పులు చేయటానికి సిద్ధమయ్యారు. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం ప్రైవేటు వ్యక్తులు నేరుగా ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు డ్రా చేయటానికి వీల్లేదు. కానీ, చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటు పార్టీలే నేరుగా నిధులు డ్రా చేసుకునేలా అవకాశం కల్పించింది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(1) నిబంధనల ఉల్లంఘనే అవుతుంది. రూ.9000 కోట్ల అప్పుల కోసం ఏపీఎండీసీకి చెందిన రూ. 1,91,000 కోట్ల విలువైన గనులను తాకట్టు పెట్టటం దారుణం. అధిక వడ్డీలకు అప్పులు తీసుకురావటం ద్వారా %ఖ్రావీణజ%పై సంవత్సరానికి రూ.235 కోట్ల అదనపు భారం పడుతోంది. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తుందో చంద్రబాబు చెప్పాలి?. మా హయాంలో ఐదేళ్లలో చేసిన అప్పుల్లో సగం చంద్రబాబు ఈ ఒక్క? ఏడాదిలోనే చేశారు' అని చెప్పుకొచ్చారు.

## ఏపీలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఏడాది కాలంలో వీటిని పూర్తి చేసి ప్రారంభించే విధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఫేజ్ టూ కింద మరో నాలుగు ఫిషింగ్ హార్బర్లలో కూడా నిర్మాణ పనులు చేపడతామని వివరించారు. 950 కిలోమీటర్ల తీర ప్రాంతంలో.. ప్రతి 50 కిలోమీటర్లకు షిప్పింగ్ బోట్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. గురువారం ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ ఆధ్వర్యంలో స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జెడ్. శివప్రసాద్, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం పనులు 78శాతం పూర్తయ్యాయని.. ఈ ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రకటించారు. రూ.595 కోట్లతో విజయవాడ విమానాశ్రయాన్ని కూడా అన్నిస్థాయిల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. త్వరలోనే నూతన నిర్మాణాలను, భవనాలను ప్రారంభిస్తామని వెల్లడించారు. విజయవాడ, కడప, తిరుపతి, కుప్పం విమానాశ్రయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. భూసేకరణ ఇతర సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించామని అన్నారు. అమరావతిలో అతిపెద్ద విమానాశ్రయం నిర్మాణానికి అధ్యయనం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూడేళ్లలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేయాలని భావిస్తున్నామని తెలిపారు.

## గంజాయిపై ప్రత్యేక నిఘా

-మొదటిపేజీ తరువాయి

గుణపాఠం చెబుతాం" అని సీఎం ఉద్ఘాటించారు. గంజాయి నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు కూడా కలిసిరావాలని కోరారు. "ప్రజలను మెప్పించి ఓట్లు వేయించుకోవాలి కానీ, తప్పుడు పనులతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశవ్యాప్తంగా పండిన మొత్తం గంజాయిలో 50 శాతం ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచే ఉత్పత్తి కావడం, దానికి విశాఖపట్నం కేంద్రంగా మారడం తీవ్ర ఆవేదన కలిగించింది" అని ఆయన అన్నారు.

గంజాయికి బానిసలవడం వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని, యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల మెడికల్ షాపుల్లో కూడా మత్తుపదార్థాలు అమ్ముతున్నారన్న సమాచారం ఉందని తెలిపారు. "గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా 'ఈగల్' పేరుతో డేగ కన్ను వేసి ఉంచుతాం. ఇప్పటికైనా మారకపోతే అలాంటి వారు రాష్ట్రంలో ఉండేందుకే అనర్హులు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే, అదే వారికి చివరి రోజు అవుతుంది" అని తీవ్రంగా హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, "రాష్ట్రంలోని 26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్ ఏర్పాటు చేశాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు నెలకొల్పాం. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే '1972' నంబర్‌కు మెసేజ్ పంపితే తక్షణమే రక్షణ చర్యలు తీసుకుంటాం. మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో 2 శాతాన్ని డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలకు కేటాయిస్తాం. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో 56 డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు ప్రకటించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం నిర్వహించేందుకు సినీనటులు కూడా ముందుకు రావాలని, ప్రజా చైతన్యం కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 5 వేల ఎకరాల్లో..ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టు.

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అమరావితి అంతర్జాతీయ స్థా?యి నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం.. అమరావతిలో మౌలిక వసతుల ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తోంది. అమరావతిని ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేసేందుకు అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అలాగే స్పోర్ట్స్ సిటీ, అమరావతిలోక్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టనుంది. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. అమరావతి కోసం అదనంగా భూమిని సమీకరించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతి అదనపు భూసమీకరణకు ఏపీ కేబినెట్ కూడా

గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.లో ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక విషయాలు వెల్లడించారు. అమరావతిలో అదనపు భూ సమీకరణకు జులై నెలాఖరులో సీఆర్డీఏ నోటిఫికేషన్ ఇస్తుందని మంత్రి నారాయణ వెల్లడించారు. అలాగే అదనపు భూ సమీకరణకు 2015 నాటి నిబంధనలే అమలు చేయనున్నట్లు తెలిపారు. దీనికి ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. అమరావతిలో 5000 ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించనున్నారు. అలాగే 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం 10 వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ వెల్లడించారు.మరోవైపు అమరావతి భవిష్యత్తు అవసరాల కోసం అదనంగా 45 వేల ఎకరాలు సమీకరించనున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. రాజధాని కోసం



భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాల్సి ఉంటుందన్న ఆయన.. ఈ నేపథ్యంలో ఎక్కువ భూమి అవసరమవుతోందన్నారు. మరోవైపు అమరావతిలో అనేక సంస్థలకు ప్రభుత్వం భూములు కేటాయిస్తోంది.రాజధాని అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దే క్రమంలో పలు కంపెనీలకు, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు అమరావతిలో భూములు కేటాయిస్తోంది. ఇప్పటి వరకూ సుమారుగా 74 సంస్థలకు అమరావతిలో భూములు కేటాయించారు. మూడేళ్లలోగా అమరావతి నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

# కనిపించని కోనసీమ లీడర్లు...

**కాకినాడ :** అమలాపురం ఎమ్మెల్యేగా గెలిచి వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన విశ్వరూప్..అప్పుడు కీలకంగా వ్యవహరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మాత్రం ఆయన పార్టీ యాక్టివిటీకి దూరంగా ఉంటున్నారట. ప్రజా సమస్యల మాట అటు ఉంచితే క్యాడర్ కష్టసుఖాలను కూడా పట్టించుకోవడం లేదట. ఇదే జిల్లా నుంచి అప్పట్లో వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా చేసిన అప్పటి ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ప్రస్తుతం సైలెంట్‌గా ఉంటూ ఎక్కడా కనిపించడం లేదు. పార్టీ కార్యక్రమాలను కూడా గాలికి వదిలేయడంతో ముమ్మిడివరం నియోజకవర్గంలో వైసీపీ యాక్టివిటీ లేకుండా పోయిందటఇక వైసీపీ రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్న రామచంద్రపురానికి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోస్.. గత ఎన్నికల్లో తన తనయుడు పిల్లి సూర్య ప్రకాశ్‌కు టికెట్ ఇప్పించుకుని గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. కానీ కూటమి గాలికి ఓటమి తప్పలేదు. ఎంపీ బోస్ మాత్రం రామచంద్రపురం నియోజవర్గంలో పార్టీ కార్యక్రమంలో నేనున్నానని చెప్పుకునే విధంగా తన కొడుకుతో పాటు కనిపిస్తున్నారు. కేవలం నియోజకవర్గానికి మాత్రమే పరిమితమయ్యారు. ఇక ఇదే జిల్లా నుంచి ఎమ్మెల్సీగా అవకాశం దక్కించుకున్న మరొక నేత తోట త్రిమూర్తులు. మండపేట నియోజవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన ఆయన ఏడాదిగా తన నియోజకవర్గం వరకు అరకొరగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారట. అయితే తోట త్రిమూర్తులు పెద్దగా యాక్టీవ్‌గా కనిపించడం లేదని క్యాడర్ అసంతృప్తిగా ఉన్నారట.గత ప్రభుత్వంలో ప్రభుత్వ విప్‌గా చేసి ఇప్పుడు అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి. ఇటీవల కాలంలో జిల్లా అధ్యక్షుడిగా పదవి ఇచ్చినప్పటికీ అది హోదాగానే ఫీల్ అవుతున్నారట ఆయన. పార్టీ కార్యక్రమాలు కానీ..ప్రజా సమస్యలపై పోరులో దూకుడు చూపించడం లేదంటున్నారు క్యాడర్.

## సింధు జలాల కోసం పాక్ విన్నపాలు

సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో పాకిస్థాన్ ఎన్ని విజ్ఞప్తులు చేసినా, బెదిరింపులకు పాల్పడినా భారత్ తన నిర్ణయం నుంచి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ గురువారం నాడు కుండబద్దలు కొట్టారు. పాకిస్థాన్ ఎన్ని లేఖలు రాసినా, వాటిని భారత్ ఏమాత్రం పట్టించుకోదని, ఒప్పంద పునరుద్ధరణపై సమీక్షించే ఆలోచనే లేదని ఆయన స్పష్టం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ ఇటీవల "రక్తం, నీళ్లు ఏకకాలంలో ప్రవహిస్తాయి" అంటూ యుద్ధానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ బెదిరింపులను మంత్రి పాటిల్ తేలిగ్గా కొట్టిపారేశారు. "బిలావల్ రాజకీయ ప్రయోజనాల కోసం తరచూ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారు. ఆయన ఉత్తరకుమార ప్రగల్భాలకు మేం భయపడం" అని ఘాటుగా బదులిచ్చారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా గతవారమే ఒప్పందాన్ని పునరుద్ధరించేది లేదని ప్రకటించారు. భారత్ తమకు రావాల్సిన నీటి వాటాను నిరాకరిస్తే యుద్ధమేనని బిలావల్ హెచ్చరించినప్పటికీ, ఉగ్రవాదంపై చర్చలు, సహకారం అవసరమని కూడా ఆయన పేర్కొనడం గమనార్హం. భారత్ రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని వాడుకుంటోందని, ఎఫ్ఏటీఎఫ్ విషయంలో పాక్ పురోగతిని అడ్డుకోవడానికి ప్రయత్నించిందని ఆరోపించారు. ఇదిలావుండగా, కిషన్‌గంగ, రాట్లే జలవిద్యుత్ ప్రాజెక్టుల వివాదాలపై విచారణ ప్రక్రియను ప్రస్తుతానికి నిలిపివేయాలని ప్రపంచ బ్యాంకును భారత్ కోరింది. పహల్గామ్ దాడి తర్వాత ఒప్పందాన్ని సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేసింది. దీనిపై ప్రపంచ బ్యాంకు ఇంకా స్పందించాల్సి ఉంది. ఒప్పందం సస్పెన్షన్ అనంతరం పాక్‌తో వాణిజ్యాన్ని కూడా భారత్ నిలిపివేసింది.

## అంతరిక్షంలోకి దూసుకెళ్లిన శుభాంశు శుక్లా..

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి భూమిని వీక్షించే అరుదైన అవకాశం దక్కించుకున్న కొద్దిమందిలో ఒకరిగా నిలవడం తన అదృష్టమని భారత వ్యోమగామి శు భాంశు శుక్లా సంతోషం వ్యక్తం చేశారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఆయన తొలిసారిగా ఐఎస్ఎస్‌లో అడుగుపెట్టారు. భూమి నుంచి సుమారు 28 గంటల సుదీర్ఘ ప్రయాణం అనంతరం అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న శుభాంశు, అంతరిక్షంలోకి వెళ్లిన 634వ వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించిన వెంటనే అక్కడున్న ఇతర వ్యోమగాములతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శుభాంశు శుక్లా మాట్లాడుతూ, "ప్రియమైన నా తోటి భారతీయులకు నాదొక చిన్న సందేశం. నేను 634వ వ్యోమగామిని. ఇక్కడకు రావడం చాలా గర్వంగా ఉంది. మీ అందరి ప్రేమ, ఆశీస్సుల వల్లే నేను ఐఎస్ఎస్‌కు చేరుకోగలిగాను. ఇక్కడ నిలబడటం చూడటానికి తేలికగానే ఉన్నప్పటికీ, నా తల కొంచెం భారంగా కాస్త ఇబ్బందిగా అనిపిస్తోంది. ఇవి చాలా చిన్న విషయాలు, కొన్ని రోజుల్లో అన్నీ అలవాటైపోతాయి. ఈ ప్రయాణంలో ఇది కేవలం తొలి అడుగు మాత్రమే. రాబోయే రోజుల్లో మేమంతా కలిసి శాస్త్రీయ పరిశోధనలు చేపడతాం. మీతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూనే ఉంటాను. ఈ ప్రయాణం చాలా అద్భుతంగా, ఉత్తేజభరితంగా ఉంది. నా భుజంపై భారత పతాకాన్ని ఎంతో గర్వంతో ధరించాను. నా ప్రయాణం పట్ల మీరు కూడా ఉత్సాహంగా ఉన్నారని భావిస్తున్నాను" అని పేర్కొన్నారు. సహచర వ్యోమగాముల గురించి ప్రస్తావిస్తూ "అంతరిక్షంలోకి రావాలని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నాను. ఇక్కడ ఉన్న వ్యోమగాములు మాకు తలుపులు తెరిచి స్వాగతం పలుకుతుంటే, సొంత ఇంట్లోకి ఆహ్వానించినట్లు అనిపించింది. ఇది నిజంగా ఒక అద్భుతమైన, కొత్త అనుభూతి. ఇక్కడికి వచ్చే ముందు నాకున్న అంచనాలన్నీ ఇప్పుడు తొలగిపోయాయి. రాబోయే 14 రోజుల పాటు శాస్త్ర పరిశోధనల్లో భాగంగా మీతో కలిసి పనిచేస్తాననే పూర్తి విశ్వాసం నాకు ఉంది" అని శుభాంశు వివరించారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్ ద్వారా భారత్‌కు చెందిన శుభాంశు శుక్లాతో పాటు అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్, పోలాండ్‌కు చెందిన స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నీవ్‌స్కీ, హంగరీకి చెందిన టిబర్ కపు అంతరిక్షంలోకి పయనమయ్యారు. భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి వీరి స్పేస్‌క్రాఫ్ట్ నింగిలోకి దూసుకెళ్లింది. గురువారం సాయంత్రానికి ఐఎస్ఎస్‌కు చేరుకుంది. సాయంత్రం 4:03 గంటలకు డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. అనంతరం కొద్దిసేపటికే వ్యోమగాముల బృందం ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించింది. ఈ మిషన్‌లో భాగంగా వీరంతా 14 రోజుల పాటు అంతరిక్ష కేంద్రంలో గడిపి, పలు శాస్త్రీయ పరిశోధనలు చేపట్టనున్నారు.

## తిరుమల నేపథ్యంలో గేమింగ్ యాప్

-మొదటిపేజీ తరువాయి

కిరణ్ రాయల్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడుకు గురువారం ఫిర్యాదు చేశారు. విషయ తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, తక్షణమే చర్యలు చేపట్టాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను ఆసరాగా చేసుకుని ఆర్థిక లబ్ధి పొందాలని చూసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

**ఏమిటీ వివాదం?**

జనసేన నేత కిరణ్ రాయల్ సమర్పించిన ఫిర్యాదు ప్రకారం, రోబ్లాక్స్ కంపెనీ తిరుమల యాత్రను పూర్తిగా అనుకరించేలా ఒక గేమింగ్ యాప్‌ను రూపొందించింది. "భక్తుల సెంటిమెంట్‌ను అవకాశంగా తీసుకొని సామాజిక మాధ్యమాల్లో రోబ్లాక్స్ కంపెనీ మోసాలకు పాల్పడుతోంది. తిరుపతి నుంచి తిరుమల ప్రయాణం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి శ్రీవారి ఆలయం, గర్భగుడిలో దైవదర్శనం చేసుకొనే దృశ్యాలతో ఈ యాప్‌ను రూపొందించారు. తిరుమల యాత్రపై ఇలా గేమ్ డిజైన్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని కిరణ్ రాయల్ తన ఫిర్యాదులో టీటీడీ ఛైర్మన్‌ను కోరారు. ఈ యాప్ ద్వారా పవిత్రమైన తిరుమల యాత్రను వ్యాపార వస్తువుగా మార్చారని, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**టీటీడీ స్పందన... విచారణకు ఆదేశం**

కిరణ్ రాయల్ ఫిర్యాదుపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తక్షణమే స్పందించారు. ఇలాంటి ఘటనలు ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. "దైవ భక్తిని వాడుకుంటూ డాలర్ల రూపంలో ఆన్‌లైన్‌లో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి కూడా కొన్ని ఫిర్యాదులు అందాయి" అని బీఆర్ నాయుడు తెలిపారు. స్వలాభం కోసం తిరుమల ఆలయ పవిత్రతకు భంగం కలిగించేలా, ఆలయ దృశ్యాలను ఉపయోగించుకుని అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ విభాగం అధికారులను ఆదేశించినట్లు ఛైర్మన్ వెల్లడించారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు టీటీడీ కట్టుబడి ఉందని, ఇలాంటి చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన పునరుద్ఘాటించారు.

## వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాయవ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరప్రాంతాల్లో గురువారం (జూన్ 26) అల్పపీడనం ఏర్పడినట్లు ఏపీఎస్‌డీఎంఏ తెలియజేసింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ అల్పపీడన ప్రభావం సుమారు నాలుగు రోజుల పాటు ఉంటుందని, ఈ సమయంలో చెదురుమదురుగా పిడుగులతో కూడిన భారీ వర్షాలు కూడా కురవవచ్చని ఏపీఎస్‌డీఎంఏ హెచ్చరించింది. అంతేకాకుండా, గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల విషయంలో అప్రమత్తత వహించాలని అధికారులు కోరారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం 27 జూన్ 2025


www.viswamvoice.com

# మాదగ ద్రవ్యాలపై అవగాహన ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉందాం.. ప్రాణాలను కాపాడుకుందాం







**అమలాపురం , జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 26:** ప్రజలు మత్తు పదార్థాల కు అలవాటు పడ్డారంటే ఆ సమాజం తిరోగమనం లో పయనిస్తోందని ఆ లాంటి చోట సామాజిక, మానసిక, శారీరక అనా రోగ్యాలు తలెత్తి భవి ష్యత్తును కుంగదీసే ప్రమాదం ఉందని జిల్లా కలెక్ట ర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. గురువారం అంతర్జాతీ య మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరిం చుకొని డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ మన లక్ష్యం అనే నినాదంతో "మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండి ప్రాణాలను కాపాడుకుం దాం "అనే ఇతివృత్తంతో సత్తె మ్మ తల్లి గుడి ఎత్తు రోడ్డు నుండి పేరూరు జంక్షన్ వరకు విద్యార్థిని విద్యార్థులతో మాదక ద్రవ్యాల పై అవ గాహన ర్యాలీని నిర్వహిం చారు ఈ సందర్భంగా ర్యాలీని ప్రారంభించి సభలో ప్రసంగిస్తూ మాదక ద్రవ్య రహిత సమాజాన్ని సాధించేందుకు అన్ని వర్గాల ప్రజలను భాగ స్వాములను చేస్తూ అవగాహనను పెంపొం దించాలని పిలుపునిచ్చా రు.మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును ఛిద్రమయ్యేలా చేస్తున్నా యని, అభం శుభం తెలియని విద్యార్థులు చిన్న వయస్సులోనే డ్రగ్స్కు బానిసలవుతు న్నారన్నారు. ప్రమాదకర వ్యసనాలపై యువత అవగాహన కలిగి ఉండా లని సూచించారు. సమా జంలో మాదక ద్రవ్యాల ను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవ హరించి, డ్రగ్స్ వినియోగాన్ని నిరోధించ డంలో భాగస్వా ములు కావాలన్నారు యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్య ను అభ్యసించాలని విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసు కోరాదన్నారు విద్యాసంస్థలు ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ వాడకం, విక్రయిస్తున్నట్లు సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచు తామ న్నారు. యువత మత్తుకు బానిసై వారి ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, ప్రతి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు మాదకద్రవ్యాలు వద్దు. ఆరోగ్యం ముద్దు అంటూ మాదక ద్రవ్యాల విని యోగంతో చేకూరే అన ర్థాలను తెలియజే యాలనే ఉద్దేశ్యంతో ఈ దినో త్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ను నివా రించడం ద్వారా విని యోగాన్ని తగ్గించ వచ్చునన్నారు మత్తులో జోగడం ప్రపంచానికి పెనువిపత్తేనని అందు లోనూ శక్తివంతమైన యువత ఈ మత్తు ప్రపంచంలో జోగు తుంటే నష్టమేనని అందుకే మత్తు వదలా లన్నారు డ్రగ్స్ ఒకసారి శరీరంలోకి ఎంటరయ్యాక వారికి కనపడేది మత్తు ప్రపంచ మేనని బడి పిల్లలకు సైతం డ్రగ్స్ చాక్లెట్స్ రూపంలో చేరువ చేస్తున్న దారుణమైన స్థితిలో నేడు మనము ఉన్నా మన్నారు. పసితనం ఈ మత్తు పదార్థాలతో వసివాడి పోతోందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుందన్నారు.నిత్యం ఏదో ఒక చోట పెద్దయెత్తు న మత్తుపదార్థాలు పట్టు బడటం పరిపాటిగా మారిందనీ. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన మత్తు పదార్థాల జాడ్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాం తాలకూ పాకిందన్నారు

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినో త్సవాన్ని పురస్కరిం చుకుని యువతను ఉద్దేశించి డ్రగ్స్ బారిన పడమని తమకు మాట ఇవ్వాలని విద్యార్థినీ విద్యార్థులచే ఆర్డిఓ కే మాధవి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడు తూ మత్తు పదార్థాలు రకర కాల రూపంలో కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు చేరుతు న్నాయన్నారు. దూమ పానం, మద్య పానంతో సరదాగా మొదలయ్యే అలవాటు క్రమంగా మాదకద్రవ్యాల దాకా విస్తరి స్తోందన్నారు. మాదకద్రవ్యాల పల్ల కలిగే నష్టంపై ప్రజల్లో అవగాహన పెం చాలని 1987లో ఐక్యరా జ్యసమితి సాధారణ సభ తీర్మానిం చిందన్నారు. ఈ క్రమంలో ఏటా జూన్ 26 ను మాదకద్రవ్యాల వ్యతి రేక దినోత్సవంగా నిర్వహి స్తున్నారన్నారు. మత్తుప దార్థాలకు అలవాటు పడినవారు గంజాయిని వివిధ రూపాల్లో వినియో గిస్తూ అలవాటు పడ్డార న్నారు. ఎక్సైజ్ సూపరిం టెండెంట్ ఎస్ కే డి వి ప్రసాద్ మాట్లాడుతూ సిరంజీల ద్వారా మత్తు మందులు తీసుకునే క్రమంలో హెచ్ఐవీ బారిన పడే ప్రమాదంఉంద న్నారు మద్యానికి బానిసలై ఎంతో మంది తీవ్ర అనా రోగ్యాల వారిన పడుతు న్నారనీ. మద్యం, డ్రగ్స్ మత్తులో తీవ్రమైన నేరాలకుపాల్పడుతున్నా రన్నారు. స్థానిక డిఎస్పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లా డుతూ కొంత మంది మత్తు పదార్థాలు లేనిదే తమ దైనందిన చర్యలు చేయలేక పోతున్నార న్నారు. ప్రస్తుతం పాన్ షాపు లు, కిరాణా దుకాణాల్లోనూ మాదకద్ర వ్యాలు యథేచ్ఛగా అమ్మే దుస్థితి నెలకొంద న్నారు. గంజా యిలో ఉండే రసాయనం వ్యక్తులను దానికి బానిస లుగా మారుస్తుందనీ అది మెదడుపై తీవ్ర ప్రభావం చూపి శ్రద్ధ ఏకాగ్రత జ్ఞాపకశ క్తిని దెబ్బతీసి చురుకుదనం సన్నగి ల్లుతుందన్నారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమా దాలు సంభవి స్తాయన్నారు మత్తుపదార్థాల మహా విధ్వంసాన్ని నిరోదిం చాలంటే తయారీ దారులు, రవాణా చేస్తున్న వారికి కఠిన శిక్షలు పడేలాచూడాల న్నారు. ధూమపానం, మద్యపానం, మాదక ద్రవ్యాల వల్ల తలెత్తే నష్టాలపై సామాజిక, ప్రసార మాధ్యమాలు, విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు మత్తు పదార్థాలకు బానిసలైన వారిని మానసిక వైద్యుల వద్దకు తీసుకుని వెళ్లి నిపుణులైన వైద్యులు సరైన చికిత్స అందిస్తే ఆ జాడ్యం నుంచి బయట పడే అవకాశం ఉంద న్నారు. పొగాకు ఉత్పత్తు ల్ని మానడానికి, ఆల్క హాల్ ఇతర మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి బయటపడటానికి ఆధు నాతన చికిత్సలు అందు బాబులోకి వచ్చాయన్నా రు.యువత మాదకద్ర వ్యాలకు బానిసైతే నైతిక విలువలు దిగజారిపోవ డం ఖాయమని తద్వారా ఆయా కుటుంబాలు రో డ్డునపడే పరిస్థితి వస్తుం దన్నారు.. ఈ కార్యక్ర మంలో డీఈవో షేక్ సలీం భాష డిఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర, ఐసిడి ఎస్ పిడి శాంతి కుమారి, వికాసా జిల్లా మేనేజర్ జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీరు రాక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** స్థానిక రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో మూడు రోజులు నుండి త్రాగునీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ వారు త్రాగునీరు కుళాయిలు ఇస్తున్నప్పుడు సమయపాలన లేకుండా ఇవ్వడం వలన ఏ టైంలో నీళ్లు వస్తుందో తెలియక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఒక నిర్దిష్టమైన సమయం ఉదయం సాయంత్రం తెలియజేస్తే అదే సమయానికి ప్రజలు తమ సమయం సద్వినియోగం చేసుకుంటామని తెలియజేశారు.గత మూడు రోజుల నుండి పంచాయతీ పరిధిలో కుళాయిలు రాక దగ్గరలో మంచినీరు తెచ్చుకోవడానికి ఎటువంటి అవకాశాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని తెలియజేశారు. పంచాయతీ వారికి కంప్లైంట్ చేసిన సమస్య పరిష్కారం కాలేదని తరచూ ఇదే సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు.దయచేసి పంచాయతీ అధికారులు ఈ సమస్యని తక్షణమే పరిష్కరిస్తారని పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.


## శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం

### అమలాపురం రూరల్, అంబాజీపేట పరిసర గ్రామాల కు

### ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రాంబాబు

**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మండలం మరియు అమలాపురం రూరల్ మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు తాత్కాలికంగా అంతరాయం కలగనుంది. జూన్ 27, 2025 (శుక్రవారం) ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు 33 కేవి విద్యుత్ లైన్లకు ఆనుకుని ఉన్న చెట్లు, కొమ్మలు తొలగింపు మరియు సబ్ స్టేషన్ల మరమ్మత్తుల పనులు నిర్వహించనుండటంతో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈపనుల వల్ల విద్యుత్ నిలిపివేయబోయే గ్రామాలు క్రింది విధంగా ఉన్నాయి: అంబాజీపేట, మాచవరం, వాకలగరువు, నందంపూడి, తొండవరం, పోతాయిలంక, సాకూరు గున్నేపల్లి, గంగలకుర్రు, కే పెదపూడి, మొసలపల్లి, పాలగుమ్మి, నడిపూడి, బండారులంక తదితర గ్రామాలు. ఈ మేరకు విద్యుత్ వినియోగదారులు ముందస్తుగా ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ శాఖకు సహకరించాలని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. రాంబాబు పత్రిక ప్రకటనలో తెలిపారు.

## ఎస్సై అశోక్,కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ మృతదేహాలకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**కొత్తపేట జూన్ 26. విశ్వం వాయిస్ న్యూస్.** విధి నిర్వహణలో భాగంగా హైదరాబాద్ వెళ్తూ కోదాడ సమీపంలో ప్రమాదానికి గురై ప్రాణాలొదిలిన ఆలమూరు ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ మృతదేహాలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘన నివాళులర్పించారు. సంఘటనాస్థలానికి బయల్దేరిన ఎమ్మెల్యే బండారు మార్గమధ్యంలో ఎస్సై అశోక్,కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ ల మృతదేహాలు తీసుకువస్తున్న వాహనం ఎదురుకావడంతో వెం టనే కారు దిగి అమరవీరులకు నివాళులు అర్పించారు. విధి నిర్వ హణలో ప్రాణాలు ఒదిలిన ఆ అమరవీరుల మృతదేహాలను చూసి ఎమ్మెల్యే చలించిపోయారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిం చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ధ్యానంతో మానసిక ఒత్తిడికి స్వస్తి...

### ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాధాకుమారి...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధాకుమారి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి చాంబర్లో ఆమె ధ్యానంపై అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో మానసిక ఒత్తిళ్ళ కారణంగానే 99 శాతం రోగాలు వస్తున్నాయని అన్నారు. మానవ శరీరం నాడీ వ్యవస్థ ఆధారంగా పనిచేస్తుంది. ప్రస్తుత జీవనశైలి ఆ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ కొంత సమయం ధ్యానానికి కేటాయిస్తే అనేక రోగాల నుంచి తప్పించుకోవచ్చని తెలియపరిచారు. వారం రోజుల పాటు సహజ యోగ, ధ్యానంపై ఉచిత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు రాధా కుమారి చెప్పారు. చైర్పర్సన్ నూక దుర్గారాణి మాట్లాడుతూ ధ్యానం అనేది మానసిక వ్యాయామమని, అదిక ఒత్తిడి, ఆందోళనల నుంచి విముక్తి పొందడంలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అందుచేత ప్రజలందరూ ధ్యానం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎర్నేని ప్రభావతి, శెట్టి కళ్యాణి, నీలం దుర్గ, మెప్మా టీఎంసీ పెండ్యాల సుజాత, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉండమట్ల రామారావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వేగుళ్ళ...



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** జనసేన సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఉండమట్ల రామారావు కుటుంబాన్ని గురువారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మెన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. కేశవరం లోని రామారావు స్వగృహానికి వెళ్లి ఆయన కుమారులు శ్రీనివాస్, రాంబాబు లను పరమర్శించించారు. రామారావు తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో ఉండమట్ల సురేష్,ఉండమట్ల గోపి,ఉండమట్ల సత్యనారాయణ, కుడిపూడి సుభాష్, కూసు సత్యనారాయణ,స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి మచ్చను తొలగించి అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలి



**కొత్తపేట జూన్ 26. విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం మాదకద్రవ్యాలు వినియోగంపై కఠిన చర్యలు తీసుకొని గంజాయి ఆంధ్రప్రదేశ్ అన్న మచ్చను తొలగించి అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ అనే విధంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక మంత్రుల కమిటీ నిత్యం పర్యవేక్షణ చేస్తుందని డ్రోన్లు జిపిఎస్ ట్రాకింగ్,బ్లాక్ చైన్ టెక్నాలజీ ఆధారిత సీసీ టీవీలు,సాంకేతిక పరిజ్ఞానంతో గంజాయి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు.గంజాయి సాగు, రవాణా, వినియోగంపై గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేసి వారికి అవగాహన కలిగిస్తుంది.ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యల వల్ల గంజాయి సాగు 1100 ఎకరాల నుండి100 ఎకరాలకు చేరుకుందన్నారు.యువతలో డ్రగ్స్ వినియోగం, లిక్కర్ వినియోగం వంటివి ఎక్కువయ్యాని యువత బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగించే ఇలాంటి వ్యసనాలు పట్ల విద్యార్థులకు తల్లదండ్రులకు నిరంతరం ప్రజాసేవలో ఉండే వారు అవగాహన కల్పించాలని కోరారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం,మద్యపానం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు మరణిస్తున్నారు. భారతదేశం నుండి అలాగే మన ఆంధ్ర దేశం నుండి గంజాయి వంటి మత్తు పదార్థాలను దేశం నుండి సమూలంగా తరిమివేసినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని దీనికి ప్రజల సహకారం అవసరం.డ్రగ్స్ పైన అవగాహన కలిగి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. గంజాయి బానిసగా మారి పోలీసులపై తిరగబడ్డ వారికి పరామర్శలు, పలకరింపులు పేరిట ప్రోత్సాహం కలిగించే చర్యలను వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి ఇకనైనా మానుకోవాలని అన్నారు.

# రూ.30.8 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-**కాజులూరు.. గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దశలవారీగా మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ అన్నారు. రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం కాజులూరు గ్రామంలో రూ.30.8 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డులను మంత్రి సుభాష్ గురువారం ప్రారంభించారు. కాజులూరు లోని నాలుగు ప్రాంతాల్లో నిర్మించిన ఈ రోడ్లను కూటమి నాయకులు,అధికారులు, గ్రామ ప్రజల సమక్షంలో మంత్రి సుభాష్ లాంఛనంగా ప్రారంభించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఈజిఏ నిధులు వెచ్చించి ఈ సీసీ రోడ్లను నిర్మించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ప్రాధాన్యత క్రమంలో గ్రామాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఇదే గ్రామంలో మరికొన్ని అభివృద్ధి పనులు రూ.19 లక్షలతో పూర్తికావస్తున్నాయని, త్వరలోనే వాటిని కూడా ప్రారంభిస్తామన్నారు. ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు, తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, పంచాయతీరాజ్ జేఈ శేఖర్,ఏపీవో, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వంవాయిస్
VISWAMVOICE TELUGU DAILY

# అత్యవసర పరిస్థితి అనేది కాంగ్రెస్ అధికార దాహంతో అన్యాయం చేసిన యుగం

**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** భారతదేశ రాజ్యాంగచరిత్రలో ఒక తేదీ మాత్రమే కాదు,అధికార దాహంలో ప్రజాస్వామ్యం యొక్క ఆత్మ నలిగిపోయిన చీకటి రోజు. ఇది కేవలం 'అత్యవసర పరిస్థితి' కాదని, అధికార దాహంతో ఉన్న కాంగ్రెస్ తన సింహాసనాన్ని కాపాడుకోవడానికి చేసిన చివరి, తీరని ప్రయత్నం అని, జాతీయ భద్రత అనే తప్పుడు సాకుతో దేశంపై బలవంతంగా రుద్దబడిన అన్యాయ కాలం అని కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి మరియు సీనియర్ బిజెపి నాయకుడు అమిత్ షా నిస్సందేహంగా స్పష్టం చేశారు. ఈ చీకటి అధ్యాయం భావ ప్రకటనా స్వేచ్ఛను గొంతు నొక్కడమే కాదుబీ అది న్యాయవ్యవస్థను చెవిటివాడిని చేసి, పత్రికలను మసకబారింది. 21 నెలల పాటు, ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక నిశ్శబ్దం మొత్తం దేశంపై వ్యాపించి, భారత పౌరులను వారి స్వంత భూమిలో ఖైదీలుగా మార్చింది. భారత ప్రభుత్వం ఈ రోజును 'సంవిధాన్ హత్య దివాస్' (రాజ్యాంగ హత్య దినం)గా పాటించాలని నిర్ణయించుకున్నప్పుడు, అది ప్రజాస్వామ్య విలువల రక్షణలో జాతీయ మేల్కొలుపు. దేశం మొత్తం భయం, అణచివేత గుప్పిట్లో ఉన్నప్పుడు, అత్యవసర పరిస్థితి యొక్క అణచివేత చీకటి మధ్య, నేడు భారత ప్రధానమంత్రి అయిన ఒక యువ ప్రచారక్, భూగర్భంలో నివసిస్తున్నప్పుడు ప్రజాస్వామ్య జ్యోతిని పైకి ఎత్తాడు. మారువేషాల్లో, కొన్నిసార్లు సన్యాసిగా, కొన్నిసార్లు వార్తాపత్రిక విక్రేతగా, అతను ప్రజా మేల్కొలుపు స్ఫూర్తిని రగిలించాడు. నేడు, ఆ నాయకుడే 140 కోట్ల మంది భారతీయుల విశ్వాసం, ఆకాంక్షలు మరియు ఆశల స్వరూపుడు. ఇది కేవలం చారిత్రక వ్యంగ్యం కాదు – ఇది కవితా న్యాయం. 'నేనే సర్వోన్నతుడిని' అనే మనస్తత్వంతో బాధపడుతున్న యుగం నుండి 'అన్నింటికంటే ఉన్నతమైన




దేశం' అనే పిలుపు ప్రజల మనస్సాక్షిగా మారిన కొత్త యుగానికి మార్పు. ప్రధాని మోదీ ప్రజాభిప్రాయాన్ని సూచిస్తే, ఆయన అత్యంత విశ్వసనీయ వ్యూహకర్త, ప్రజాస్వామ్యానికి దృఢమైన రక్షకుడు మరియు ఆధునిక భారతదేశ చాణక్య అమిత్ షా, ప్రజాస్వామ్యాన్ని కేవలం ఒక వ్యవస్థగా కాకుండా, భారతీయ జీవన విధానంలో అంతర్భాగంగా చూసే ఆ స్ఫూర్తికి అప్రమత్తమైన సంరక్షకుడు. 'సంవిధాన్ హత్య దివస్' అనే జాతీయ కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగం కేవలం ప్రసంగం కాదు, అది ప్రజాస్వామ్యానికి పునర్నిర్వచనం. జూన్ 24, 1975 రాత్రి భారత చరిత్రలో అత్యంత చీకటి రాత్రి అని, ఆ రాత్రి ప్రజాస్వామ్యం 21 నెలల పాటు మసకబారిపోయిందని ఆయన దేశానికి గుర్తు చేశారు. వంటగది మంత్రివర్గం ఆదేశం మేరకు, పార్లమెంటు లేదా క్యాబినెట్ ఆమోదం లేకుండా, ఒకే సంతకం రాజ్యాంగాన్ని మసకబారింది. రాజ్యాంగ సభను రూపొందించడానికి 2 సంవత్సరాలు, 11 నెలలు మరియు 18 రోజులు పట్టిన అదే రాజ్యాంగం, ఒక డిక్రీతో కుంటుపడింది. 1.10 లక్షలకు పైగా రాజకీయ మరియు సామాజిక కార్యకర్తలను జైలులో పెట్టారు, 1 కోటి మందికి పైగా పౌరులను బలవంతంగా క్రిమిరహితం చేశారు మరియు 253 మంది జర్నలిస్టులను అరెస్టు చేశారు. సెన్సార్‌షిప్ పత్రికలను ఎంతగా దెబ్బతీసిందంటే, వార్తాపత్రికల సంపాదకీయ పేజీలు ఖాళీగా ముద్రించడం ప్రారంభమైంది. సంబంధిత ప్రశ్న ఏమిటంటే, దేశం నిజంగా ప్రమాదంలో ఉందా? లేదా సింహాసనం జారిపోతుందా? నేడు, చరిత్రే దీనికి సమాధానం ఇస్తుంది. ఈ సంక్షోభం ఎప్పుడూ దేశం గురించి కాదు, ఇది ఒక కుటుంబ శక్తి మనుగడ గురించి. కొన్ని పార్టీలు ఇప్పుడు రాజ్యాంగాన్ని రక్షించడం గురించి పదే పదే మాట్లాడుతుండగా, 1975లో దానిని హత్య చేసిన చేతులు ఒకటేనని గుర్తుంచుకోవాలి. పార్లమెంట్, న్యాయవ్యవస్థ, పత్రికలు అన్నీ లొంగదీసుకోవడానికి ప్రయత్నించబడ్డాయి. ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని సమర్థిస్తున్న పార్టీలు అప్పట్లో పాలనతో నిలబడి దాని నుండి ప్రయోజనం పొందాయి. కాంగ్రెస్ రాజకీయ క్షీణత ఆ యుగంలో ప్రారంభమైందనేది కూడా చారిత్రక సత్యం, ఈ క్షీణత ఇప్పుడు దానిని అసంబద్ధత అంచుకు తీసుకువచ్చింది. అత్యవసర పరిస్థితి కేవలం చరిత్ర పుస్తకాలలో ఒక అధ్యాయం కాదు, ప్రజాస్వామ్యానికి ఎల్లప్పుడూ అప్రమత్తమైన సంరక్షకులు అవసరమని ఇది ఒక హెచ్చరిక. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో, భారతదేశం 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందాలని ప్రతిజ్ఞ చేసింది. గతంలో జరిగిన తప్పులను మనం గుర్తుంచుకోవడమే కాకుండా వాటి నుండి నేర్చుకున్నప్పుడే ఆ ప్రతిజ్ఞ నెరవేరుతుంది. నేడు, భారతదేశం 'నేను' కాదు, 'మనం' అనే స్ఫూర్తితో నాయకత్వం వహించే యుగంలోకి అడుగుపెట్టింది. మరియు ఈ పరివర్తన కేవలం రాజకీయం కాదు, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని సాంస్కృతిక మరియు జాతీయ స్పృహ యొక్క పునరుజ్జీవనం.

# రాష్ట్రంలో పనుల్లేక పస్తులుంటున్న కార్మికులు

- ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి
- కార్మికులు రోడ్డున పడకుండా చూడండి
- జూలై 4న ఆకలికేకలు పేరుతో రోడ్డుమీద కార్మికుల భిక్షాటన కార్యక్రమం
- సీఎం, డిప్యూటీ సీఎం,మంత్రులు నారా లోకేష్,వాసంశెట్టి సుభాష్ మాకు న్యాయం చేయాలి
- గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బొజ్జ రామకృష్ణ వినతి
- దేవీచౌక్ లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో వినతిపత్రం అందచేత

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో పనుల్లేక పస్తులు ఉంటున్న కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బొజ్జ రామకృష్ణ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను వంద రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పిన నాయకులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగొందల రోజులైనా పట్టించుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. కార్మికుల బాధలు పడుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా పట్టించుకోపోతే జూలై 4 'ఆకలి




కేకలు'పేరుతో రోడ్డు మీద భిక్షాటన చేస్తామని బొజ్జ రామకృష్ణ చెప్పారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజమండ్రి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా దేవీచౌక్ లో అధికారులు ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కేంద్రంలో బొజ్జ రామకృష్ణ గురువారం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఒక వినతిపత్రం అంద జేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీ.ఎం పవన్ కల్యాణ్ తొలిసారిగా రాజమండ్రి వస్తున్నందుకు సంతోషం వ్యక్తంచేశారు.తమ సమస్యలను పరిష్కరించేందుకు పవన్ కల్యాణ్ కృషి చేయాలని ఆయన కోరారు. భవన నిర్మాణ కార్మికులు,ఇతర రంగాలకు చెందిన కార్మికులు ఏళ్ళతరబడి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం,కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,యువ మంత్రి నారా లోకేష్ తగు చర్యలు తీసుకుని ఇకనైనా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.లేకుంటే కార్మికులు రోడ్డున పడతారని బొజ్జ రామకృష్ణ అన్నారు.కార్మికుల సంక్షేమ




బోర్డును యధావిధిగా కొనసాగించాలని, కార్మికులకు మ్యారేజీ స్కీం, డెలివరీ స్కీం విడుదలచేయాలని, యాక్సిడెంట్ మరణానికి,సహజ మరణానికి ఆర్థిక సహాయం చేయాలని, ఎన్.ఎ.సి.ట్రైనింగ్ విధానం వర్తింప చేయాలని కార్మికులు పిల్లలకు విద్య నిమిత్తం స్కాలర్ షిప్ లు ఇవ్వాలని, నిలిచిపోయిన 40 వేల క్లైములను విడుదల చేయాలని, కార్మికులకు సెస్ ఖర్చు చేయాలని కోరుతూ బొజ్జ రామకృష్ణ వినతి పత్రం సమర్పించారు.కార్యక్రమంలోవిశ్వకర్మ వడ్రంగి పని వాళ్ళ సంఘం అధ్యక్షుడు దేవగుప్త శ్రీనివాస్, రాజమహేంద్రవరం ప్లంబర్స్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కొండపల్లి నాగేశ్వరావు, ఉపాధ్యక్షుడు సీతాల మునిరాజు, రాజరాజ నరేంద్ర పెయింటర్స్ వర్కర్స్ రెడ్ యూనియన్ అధ్యక్షుడు బోరపాటి రాజన్న, సభ్యులు లాజర్ వెంకట్రావు, గోవిందు లక్ష్మణరావు, శ్రీను, శ్రీ విఘ్నేశ్వర బోర్డు సెంట్రింగ్ వర్కర్ యూనియన్ కార్యదర్శి మీసాల గణేష్ కుమార్, తాపీ పనివాళ్ల సంఘం నాయకుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

**శాంతి,ఆర్థిక భద్రతకు డ్రగ్స్ అవరోధం**

**డ్రగ్స్ రహిత సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్**







**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం..మాదకద్రవ్యాలు లేని సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా రామచంద్రపురంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీను మంత్రి సుభాష్ జెండా ఊపి ప్రారంభించారు.తొలుత విద్యార్థులు,యువతతో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేసే మాదకద్రవ్యాలు పట్ల విద్యార్థులు,యువత, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.రాష్ట్రంలో డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక మంత్రుల కమిటీ నిత్యం పర్యవేక్షణ చేస్తుందని, డ్రోన్లు జిపిఎస్ ట్రాకింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ ఆధారిత సీసీ టీవీలు, సాంకేతిక పరిజ్ఞానంతో గంజాయి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. గంజాయి సాగు,రవాణా, వినియోగంపై గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేసి వారికి అవగాహన కలిగిస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యల వల్ల గంజాయి సాగు 1100 ఎకరాల నుండి 100 ఎకరాలకు చేరుకుందన్నారు. గంజాయి సాగు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామన్నారు. యువతలో డ్రగ్స్ వినియోగం,లిక్కర్ వినియోగం వంటివి ఎక్కువయ్యాని యువత బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగించే ఇలాంటి వ్యసనాలు పట్ల విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని కోరారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం,మద్యపానం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలు కష్టాలు పాలవుతున్నారు.దేశం నుంచి గంజాయి వంటి మత్తు పదార్థాలను సమూలంగా తరిమివేసినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం ర్యాలీ ఆర్డీవో కార్యాలయం నుంచి ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా రాజగోపాల్ సెంటర్ కి చేరుకొని అక్కడ మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉదేశించి సిఐ వెంకట నారాయణ మీడియాతో మాట్లాడుతూ, ఈ ర్యాలి ఉదేశం డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా నిర్వహించడం జరిగిందన్నారు.డ్రగ్స్ నివారణకు ఎలా అనే అంశంపై మరియు డ్రగ్స్ ఎక్కడైనా ఆనవాళ్లు కనిపిస్తే పోలీస్ వారికి ఎలా తెలియజేయలో చెప్పమన్నారు. డ్రగ్స్ నిర్మూలన అనేది ఒక పోలీస్ వ్యవస్థ మీద వల్ల కాదని,ముఖ్యంగా ప్రజలు యొక్క సహాయ సహకారాలు ఉండాలని తెలిపారు. శాశ్వతంగా డ్రగ్స్ నిర్మూలించాలి అంటే ప్రజలు వల్లే సాధ్యం అవుతుందని అందుకే ఈ ర్యాలి నిర్వహించడం జరిగిందన్నారు.అలానే మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రామచంద్రపురంలో యాంటీ డ్రగ్స్ డే పై ప్రజలలో అవగాహన కలిపించే విధంగా పోలీస్ శాఖ వారు చేపట్టిన ఆర్డీఓ ఆఫీస్ నుండి పోలీస్,ఎక్స్చేంజ్,రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది మరియు అంగన్వాడీ, ఆశా వర్కర్లు,పట్టణ కళాశాల స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయలుతో కలిసి భారీ ర్యాలిలో పాల్గొనడం చాలా సంతోషం అనిపించిదన్నారు. అలానే డ్రగ్స్ అనేది జీవితాలను నాశనం చేస్తాయని,ముఖ్యంగా యువతను చెడు మార్గాలకు అలవాటు పడే విధంగా వుంటాయన్నారు. అతి ముఖ్యమైన విషయం ఏమిటీ అంటే ఈ డ్రగ్స్ సెవించడం వలన విశక్షణ కోల్పోయి అనేకమంది ఆడపిల్లలు మీద అత్యాచారాలు,మడర్లు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.యువత ఎట్టిపరిస్థితిలోనూ డ్రగ్స్ కు బానిష అవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు,సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ,ఎస్ఐ లు నాగేశ్వరరావు,లక్ష్మణ్, భుజంగరావు,ఎక్సైజ్ సీఐ, పలువురు అధికారులు,అంగన్వాడీ, ఆశాకార్యకర్తలు,పట్టణ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయలు మరియు కూటమి పార్టీ నాయకులు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు,యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు వీడండి - మంచి జీవితాన్ని గడపండి

**మత్తు పదార్థాల వినియోగంపై గ్రామస్థాయి నుంచి ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**నిర్మూలనకు కమ్యూనిటీ విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేయాలి**

**మంత్రి కందుల దుర్గేష్,జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యువతలో అవగాహన కల్పించేందుకు గాను గురువారం సాయంత్రం స్థానిక వై జంక్షన్ నుండి ఆనం కళా కేంద్రం వద్ద గల సుబ్రమణ్యం మైదానం వరకు ఎక్సైజ్, అంగనవాడి, పోలీస్ ,విద్యార్థులు తో కలిసి రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా పోలీసు సూపరింటెండ్ నరసింహకిషోర్, రాజమహేంద్రవరం పట్టణ శాసనస భ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కాలినడకన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం గా ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని చెప్పారు.మత్తు పదార్థాల వ్యతిరేక ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం "మత్తుకి దూరంగా ఉండాలి" అనే సంకేతం ప్రజల్లోకి పంపడమని చెప్పారు. రాబోయే తరాల వారిని మనం ఈ మత్తు పదార్థాల మహమ్మారి నుండి కాపాడుకోవాలంటే గ్రామ, జిల్లా స్థాయి నుంచి వీటిపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు . ఇది ప్రభుత్వ కార్యక్రమం గా భావించక, ప్రతి పౌరుడు తన భవిష్యత్తుకు బాటలు వేసుకోవడానికి ఒక మార్గంగా భావించాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, యువత ఎక్కువగా మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని,తద్వారా వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు, అధికారులు, ప్రజలు సమైక్య శక్తిగా గ్రామస్థాయి నుంచి యువతలో అవగాహన కల్పించినప్పుడే అనుకున్న ఫలితాలను సాధించగలుగుతామని చెప్పారు . గ్రామస్థాయి నుంచి కమ్యూనిటీ విజిలెన్స్ బృందాలు ఏర్పడి మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు. గ్రామ, జిల్లాలో ఎవరైనా కొత్త వ్యక్తులు మత్తు పదార్థాల విక్రయాలు చేస్తున్నట్లు అనుమానం వస్తే అట్టి సమాచారాన్ని వెంటనే పోలీస్ శాఖ వారికి తెలియచేయాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో గంజాయి, మత్తుపదార్థాలు విక్రయాలు జోరుగా జరిగాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పరిస్థితి మారిందని ఆయన తెలియజేశారు. ఆరోగ్య, సంపన్న (హెల్తీ, వెల్తీ ) రాష్ట్రం గా ఉండాలన్నది ముఖ్య మంత్రి అభిమతమని, 2047 సంవత్సరం నాటికి స్వర్ణాంధ్ర సాకారం కావాలి అంటే మాదక ద్రవ్యాలు నిర్మూలించాలని ఆయన తెలియజేశారు. దీనికై ఒక కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేసుకొని రోజు వారీ అమలు చేయాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల వారి భాగస్వామ్యంతో ఈరోజు భారీ స్థాయిలో ర్యాలీని చేపట్టినట్టు చెప్పారు. మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. విద్యార్థులు,యువత, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ అన్నారు. గుంటూరు జిల్లాలో నిర్వహించిన మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ లో రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా పాల్గొన్నారని, అదే స్ఫూర్తి తో డ్రగ్స్ నివారణకు అందరూ కృషి చేయాలని చెప్పారు. 8, 9 తరగతులు చదువుకునే చిన్న పిల్లలు ఎక్కువగా ఈ మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని వారిని గుర్తించి తగు చికిత్స అందించాలని చెప్పారు. డ్రగ్స్ నివారణ యజ్ఞం లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా పోలీస్ సూపరింటెండ్ డి నరసింహ కిషోర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు జిల్లా కేంద్రాలలో మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మాదకద్రవ్యాలు వినియోగించే వారిలో పురుషుల శాతం అధికమని, కానీ వాటి వల్ల బాధితులుగా మారుతున్న వారిలో మహిళలే అధికంగా ఉంటున్నారని, దీనికి కారణం డ్రగ్స్ వల్ల మహిళలపై హింస పెరగడమేనని ఎస్పీ చెప్పారు. గ్రామ, జిల్లాస్థాయిలో ఎక్కడైనా మాదక ద్రవ్యాల విక్రయాలు జరిగినట్లు సమాచారం తెలిస్తే స్వచ్ఛందంగా వెంటనే పోలీసు శాఖ వారికి తెలియజేయవలసిందిగా ఆయన కోరారు. దీనికై టోల్ ఫ్రీ నెంబర్ ఉందని చెప్పారు.డ్రగ్స్ మాఫియాకు భయపడి మనకెందుకులే అని ఊరుకుంటే ఏదో ఒక రోజు అందరం బాధితులం కావాల్సి వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.జిల్లాలో ఎక్కడైనా మత్తుపదార్థాల విక్రయాలు జరిగితే 112 కాల్ సెంటర్ కు ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు ముందుకు రావాలని కోరారు. హత్యలు,అఘాయిత్యాల కు మాదకద్రవ్యాల వినియోగమే కారణమని చెప్పారు. సాంకేతికత సాయంతో డ్రగ్స్ మూలాలు కనుక్కోవాలని అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాలు చేరవేస్తున్న వారిని, విక్రయిస్తున్న వారిని గుర్తించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ అందరిచే మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య, విద్య, సాంఘిక సంక్షేమ, పోలీస్,ఎక్సైజ్ తదితర శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అఖండ గోదావరితో చారిత్రక నగరానికి మరింత శోభ

**అట్టహాసంగా అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన ఘనంగా**

**త్వరలో గోదావరి పరివాహక ప్రాంతాలకు కొత్త సొబగులు**

**కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీ, మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ప్రజాప్రతినిధులు**

**వికసిత్ రాజమహేంద్రవరంలో భాగమే అఖండ గోదావరి 2047 పుష్కరాలకు అఖండ గోదావరి ప్రాజెక్టు పూర్తి : పురందేశ్వరీ హామీ**

**పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పనితీరును ప్రశంసించిన వక్తలు**









**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రూ.94.44కోట్లతో రాజమహేంద్రవరం లోని పుష్కర్ ఘాట్ చెంతన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీ, మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో అట్టహాసంగా అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది.తొలుత సభావేదిక ఆవరణలో అఖండ గోదావరి పర్యాటక విశేషాలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను కేంద్ర, రాష్ట్ర మంత్రులు, అధికారులు సందర్శించారు. అంతకుముందు రాజమహేంద్రవరం సమీపంలోని మధురపూడి విమానాశ్రయంలో మంత్రి కందుల దుర్గేష్ కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజమండ్రికి తొలిసారి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా అఖండ గోదావరి ప్రాజెక్టుతో చారిత్రక నగరం రాజమహేంద్రవరం ఇకపై అంతర్జాతీయ, దేశ, రాష్ట్ర పర్యాటకులతో పర్యాటక శోభను సంతరించుకోనుందని వక్తలు ఉద్ఘాటించారు. 2047 పుష్కరాల నాటికి అఖండ గోదావరి ప్రాజెక్టు పూర్తి అయి పర్యాటకులకు అందుబాటులోకి రానుందన్నారు.తద్వారా స్థానికంగా హోటళ్లు, రెస్టారెంట్లు, రవాణా, ఇతర రంగాలు విస్తరించడం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 8వేల మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశముందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి ప్రాజెక్టు కు శంకుస్థాపన జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభ్యర్థన మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో నేడు ఎన్నో ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసుకుంటున్నామని తెలిపారు. ఏపీలో ప్రాజెక్టుల రూపకల్పనకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్,ఎంపీ పురందేశ్వరీలు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. చారిత్రాక నగరి అయిన రాజమండ్రిలో కొలువై ఉన్న పుష్కర్ ఘాట్ ను అధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. డిప్యూటీ సీఎం,ఎంపీ పురందేశ్వరీ, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ల చొరవతో ఏపీలో పర్యాటక రంగ అభివృద్ధికి దాదాపు రూ.450 కోట్లకు పైగా నిధులు మంజూరు చేశామన్నారు.స్వదేశీ దర్శన్, ప్రసాద్, శాస్కి, ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్ మెంట్(సీబీడీడీ) తదితర స్కీమ్ ల ద్వారా పర్యాటక రంగ అభివృద్ధికి కేంద్రం దోహదం చేస్తుందని, తద్వారా భారతదేశాన్ని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఏపీలో స్వదేశీ దర్శన్ స్కీమ్ ద్వారా 2015-17లో కాకినాడ హోప్ ఐల్యాండ్,కోరింగ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, పులికాట్ సరస్సు, మైపాడు బీచ్, ఇసుకపల్లి లో సర్క్యూట్, బుద్ధిస్ట్ సర్క్యూట్ లో భాగంగా శాలిహుండం, బావికొండ, అమరావతికి సహకారం అందించామని పేర్కొన్నారు. స్వదేశీ దర్శన్ 2.0 ద్వారా అరకు, బొర్రా గుహలు, లంబసింగి, సూర్యలంక బీచ్ లను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. పర్యాటకులకు సాహస పర్యాటక అనుభవాలను అందిస్తున్నామన్నారు.ప్రసాద్ స్కీమ్ ద్వారా అధ్యాత్మిక టూరిజానికి బాటలు వేస్తున్నామన్నారు.అమరావతి, శ్రీశైలం దేవాలయాల్లో భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని, సింహాచలం వరాహ లక్ష్మీ నర్సింహస్వామి దేవస్థానంలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాన్నారు. ఆ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నయని పేర్కొన్నారు. అన్నవరం దేవాలయంలో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.శాస్కి (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ ) స్కీమ్ ద్వారా అఖండ గోదావరి ప్రాజెక్టు అభివృద్ధికి దాదాపు రూ.95 కోట్ల నిధులు కేటాయించామని, తద్వారా పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందించేందుకు, హేవలాక్ బ్రిడ్జి, పుష్కర్ ఘాట్ ల అభివృద్ధికి నిధులు ఖర్చు చేయనున్నామ న్నారు. హేవలాక్ బ్రిడ్జిని మల్టీ ఫంక్షనల్ టూరిస్ట్ హబ్ గా తీర్చిదిద్ది, దాదాపు 1.2 కి.మీల పొడవునా ఉన్న స్పాన్ లలో థీమ్ పార్కులు అభివృద్ధి చేస్తామన్నారు . అంతేగాక రాజమండ్రి, ఏపీ చరిత్రను తెలుపుతామన్నారు. 120 ఎకరాల్లో బ్రిడ్జిలంకను వృద్ధి చేస్తామని, బోటింగ్ తో పాటు టెంట్ సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. నిత్యహారతిలో భాగంగా గోదావరి హారతి ఘాట్ ను అధ్యాత్మిక కేంద్రంగా మారుస్తామన్నారు. కడియం నర్సరీలను ఎక్స్ పీరియన్స్ సెంటర్ గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కడియపులంకను అభివృద్ధి చేస్తామని, క్రూయిజ్ టూరిజం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గోదావరి కాలువలో బోటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. తొలుత ఏటా 10-15 లక్షల మంది పర్యాటకులు సందర్శించేలా అఖండ గోదావరి ప్రాజెక్టును తీర్చిదిద్దబోతున్నామన్నారు. 2035నాటికి 35 లక్షల మంది పర్యాటకుల లక్ష్యంగా చర్యలు తీసుకుంటామన్నారు.అఖండ గోదావరి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి దేశంలోనే ప్రఖ్యాత స్పాట్ గా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఇవేగాక పుట్టపర్తి, అరకులలో లైట్స్ అండ్ సౌండ్ షో ఏర్పాటుతో పాటు వైజాగ్ పోర్టులో క్రూయిజ్ అండ్ కార్గో టర్మినల్, తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికీకరిస్తున్నట్లు వెల్లడించారు.పర్యాటక, అతిథ్య రంగాలు సుస్థిర అభివృద్ధి చెందాలన్నదే తమ ధ్యేయమన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెండుగా అవకాశాలు, వనరులున్నాయని,తద్వారా ఉపాధి అవకాశాలు విస్తృతంగా వస్తాయని తెలిపారు.ఏపీలో బుద్ధిస్ట్ సర్క్యూట్, కోస్టల్ లో ఎకో టూరిజం ఏర్పాటు చేస్తామని, పీపీపీ విధానంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పలువురి అభ్యర్థనల మేరకు రాజమండ్రి నగరాన్ని వారసత్వ సాంస్కృతిక రాజధాని గా గుర్తింపు కు చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో,ఏపీ రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని, 2023లో టూరిజం రంగం దేశ ఎకానమీకి 10 శాతం ఆదాయం అందించిందని వివరించారు.అంతర్జాతీయ పర్యాటకుల ఆకర్షణలో భారతదేశం మెరుగైన స్థానం సంపాదించాలని భావిస్తున్నామని, ఇప్పటికే ఆదిశగా అడుగులు వేశామన్నారు..దేశంలో పర్యాటకుల సందర్శన క్రమక్రమంగా పెరుగుతుందని, ప్రపంచవ్యాప్తంగా పర్యాటకుల శాతం వేగంగా పెరిగింది భారతదేశంలో మాత్రమేనని స్పష్టం చేశారు. తాము చేస్తున్న ప్రయత్నాల వల్ల ప్రపంచ ఆర్థిక టూరిజం అండ్ ట్రావెల్ డెవలప్ మెంట్ ఇండెక్స్ లో 54వ స్థానంలో ఉన్న ఇండియా 39వ స్థానానికి చేరుకుందని, టాప్ 10 దేశాల్లో ఒకటిగా నిలవాలన్నదే తమ లక్ష్యమన్నారు. 2047 నాటికి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రధాని మోదీ నాయకత్వంలో ఇండియాలో 3 ట్రిలియన్స్ డాలర్ల ఎకానమీ అభివృద్ధి జరగాలి..టూరిజం రంగం ద్వారా 10 శాతం జాతీయ జీడీపీకి అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. భారతదేశం 2047 నాటికి వికసిత్ భారత్ గా విరాజిల్లుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం విజయవంతం చేసినందుకు జిల్లా అధికార యంత్రాంగాన్ని, స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రజానీకాన్ని అభినందిస్తున్నానని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలిపారు.

### కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో పర్యాటకం అభివృద్ధి – ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాజమండ్రి అనగానే గుర్తొచ్చేది గోదావరి తీరమన్నారు. తీరం వెంబడి నాగరికత, నాగరికత ఉన్న చోట భాష వృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. అలాంటి ఈ నేల ఆంధ్రుల అన్నపూర్ణగా పేర్గాంచిన డొక్కా సీతమకు, మహాభారతాన్ని తెలుగులో అందించిన ఆదికవి నన్నయకు, ఎంతో మంది కళాకారులకు,సామాజిక వేత్తలకు,బాపు-రమణల్లో ఒకరైన ముళ్లపూడి వెంకటరమణ తదితర ఎందరో గొప్ప వ్యక్తులకు జన్మనిచ్చిందని తెలిపారు. హేవలాక్ బ్రిడ్జి చాలా పురాతనమైందని, చాన్నాళ్లుగా నిరుపయోగంగా ఉందని, దీన్ని బాగుచేసుకొని టూరిజం ప్రాజెక్టుగా వినియోగించుకోవాలన్నది చాలా దశాబ్దాలుగా గోదావరి ప్రజల ఆకాంక్ష, కల అని తెలుపుతూ ఈ కలను సాకారం చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. దాదాపు రూ.450 కోట్లతో 7 టూరిజం ప్రాజెక్టుల పనులు ప్రారంభిస్తున్నామన్నారు. ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని 2024 ఎన్నికల సమయంలో ఎన్డీయే సర్కార్ నిర్ణయించిందని, అందులో భాగమే అఖండ గోదావరి ప్రాజెక్టు అని తెలిపారు. పర్యాటక రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే వందల సంఖ్యలో ఉపాధి దొరుకుతుందన్నారు. రాష్ట్రంలో టూరిజం ప్రాజెక్టులు పూర్తయితే దాదాపు 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వివరించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే పదం కాదు..శక్తివంతమైన ప్రభుత్వం అని అర్థం చెప్పారు. రాష్ట్రంలో, కేంద్రంలో శక్తివంతమైన ప్రభుత్వాలు ఉండటం వల్ల ప్రాజెక్టులు సులువుగా వస్తాయని, త్వరగా పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందందన్నారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మొదటి నుండి ఏపీకి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని గుర్తుచేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడటంలో, నాపోలవరం ప్రాజెక్టు విషయంలో, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా కాపాడారని స్పష్టం గుర్తుచేశారు. ఏపీ అభివృద్ధికి కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సహకారం ఎప్పుడూ ఉంటుందని, ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏపీకి 974 కి.మీల సుదీర్ఘ సముద్రతీరం, గోదావరి, కృష్ణా, వంశధార, నాగావళి, ఇంకా ఎన్నో చిన్న నదులు ఉన్నాయని తెలుపుతూ నదీ పరివాహక ప్రాంతాల్లో రివర్ ఫ్రంట్ ఏరియా ఉంటుందని, విదేశాల్లో ఈ ప్రాంతాన్ని టూరిజం స్పాట్ లుగా అభివృద్ధి చేసుకుంటున్నారన్నారు..ఏపీలో నదులు సంస్కృతిలో భాగమని, ఈ క్రమంలో పుష్కర్ ఘాట్ అభివృద్ధితో పాటు చారిత్రక, కళా, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అన్నవరం, గండికోట, శ్రీశైలం తదితర ప్రాంతాలు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో అభివృద్ధి చెందుతున్నాయన్నారు.ఇటీవల విదేశాల పర్యటనకు దుర్గేష్ వెళ్లి వచ్చారు.. పవిత్ర బుద్ధ భగవానుని అవశేషాలను వియత్నాం దేశానికి తీసుకెళ్లారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సహకారంతో 2035 నాటికి 35 లక్షల మంది పర్యాటకులను అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు ద్వారా ఆకర్షించేలా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యాటక కేంద్రాలకు పునరుజ్జీవం పోసేలా ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వం, పర్యాటక రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలి అన్న ఆలోచనతో ఉన్న నేలబిడ్డ కందుల దుర్గేష్ ల సారథ్యంలో పర్యాటక రంగం ముందుకు వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖండ గోదావరి ప్రాజెక్టుకు ముందుండి సహకారం అందించిన ఎంపీ పురందేశ్వరీ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వీరులు పుట్టిన నేల రాజస్థాన్ నుండి కేంద్రమంత్రి షెకావత్ వచ్చారని, అంత పౌరుషం ఉన్న నేల అంతే పౌరుషం ఉన్న ఆంధ్రప్రదేశ్ నేల స్వభావాన్ని అర్థం చేసుకుందని ఉదహరిస్తూ కేంద్ర మంత్రి షెకావత్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

### రాజమహేంద్రవరాన్ని చారిత్రక, సాంస్కృతిక రాజధానిగా గుర్తించాలని పర్యాటక మంత్రి దుర్గేష్ అభ్యర్థనను పార్లమెంట్ లో వెల్లడించాను – ఎంపీ పురందేశ్వరీ

రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే అభివృద్ధి పరుగులు తీస్తుందని చెప్పాం..ప్రజలు విశ్వసించి ఎన్డీయే కూటమిని గెలిపించారు.. అందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ చిరకాల స్వప్నమైన వికసిత్ భారత్ లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ ఒక భాగమని అందరూ గుర్తించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుండి అమరావతి రాజధాని నిర్మాణం మొదలుకొని పోలవరం ప్రాజెక్టు, విశాఖ రైల్వేజోన్, స్టీల్ ప్లాంట్, ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఇలా అన్నింటికి ప్రోత్సాహం ఇస్తూ అన్ని విధాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని పేర్కొన్నారు. వికసిత్ ఆంధ్రరాష్ట్రం కావాలంటే వికసిత్ జిల్లాలు కావాలి..అంటే వికసిత్ రాజమహేంద్రవరం వికసిత్ ఆంధ్రప్రదేశ్ లో భాగమని గుర్తించాలని కోరారు. వికసిత్ రాజమహేంద్రవరంలో భాగంగానే అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపనతో పాటు పలు ప్రాజెక్టులు ప్రారంభించడం జరుగుతోందని,100 ఏళ్లకు పైగా చరిత్ర కలిగి నిరుపయోగంగా ఉన్న హేవలాక్ వంతెన ప్రాధాన్యతను కేంద్రం గుర్తించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తోందన్నారు. గోదావరి రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా విగ్రహాలు తొలగించకుండా అభివృద్ధిని చేయాలని పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ కు సూచించామని వివరించారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని నేడు అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా పుష్కర్ ఘాట్ ను అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ రాజమహేంద్రవరాన్ని చారిత్రక, సాంస్కృతిక రాజధానిగా గుర్తించాలని అభ్యర్థించారు..ఇప్పటికే ఈ అంశాన్ని తాను పార్లమెంట్ లో లేవనెత్తాను..రాజమహేంద్రవరాన్ని హెరిటేజ్ సిటీగా గుర్తించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజమహేంద్రవరాన్ని పర్యాటకంగా, అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం..ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. గౌతమీ లైబ్రరీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలుపుకుంటూ రాజమహేంద్రవరం అభివృద్ధికి కచ్చితంగా తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.

### రాష్ట్ర పర్యాటక ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి షెకావత్ సంపూర్ణ సహకారం అందించారు.. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు:మంత్రి కందుల దుర్గేష్

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అఖండ గోదావరి ప్రాజెక్టుతో అధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక రాజధాని రాజమహేంద్రవరం, పరిసర ప్రాంతాలకు మరింత శోభ తెస్తామన్నారు. ఉభయగోదావరి జిల్లాల పర్యాటక కేంద్ర ప్రాజెక్టు ఈ అఖండ గోదావరి అని తెలిపారు. రూ.94.44 కోట్ల అంచనా వ్యయంతో అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగడం శుభ సందర్భంగా భావిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులో భాగంగా హేవలాక్ బ్రిడ్జి, బ్రిడ్జిలంక, పుష్కర్ ఘాట్, కడియం నర్సరీలు, నిడదవోలు కోట సత్తెమ్మ దేవాలయం,గోదావరి కాలువను సర్క్యూట్ గా ఏర్పాటు చేయనున్నామని వివరించారు. అఖండ గోదావరి ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారు చేసుకొని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను న్యూఢిల్లీలో కలిశామని, తొలి నుండి కేంద్ర మంత్రి షెకావత్ సంపూర్ణ సహకారం అందించి ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనల మేరకు ఈ ప్రాజెక్టును మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరవ చూపించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీలకు ధన్యవాదాలు తెలిపారు.

అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు విచ్చేసిన షెకావత్ తో డిప్యూటీ సీఎం అయ్యాక తొలిసారి రాజమహేంద్రవరానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్ కు, కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. 127 ఏళ్ల క్రితం బ్రిటీష్ వారు నిర్మించిన హేవలాక్ వంతెనను సుందర పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. హేవలాక్ వంతెనను కొత్త రూపు తేవాలన్న ఆలోచనకు చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నా కార్యరూపం దాల్చలేదని, ఈ ప్రయత్నాలను కార్యరూపంలోకి తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం వేస్తున్న తొలి మెట్టు అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ప్రాజెక్టులో భాగంగా పిచ్చుకలంకను, గోదావరి పరిసర ప్రాంతాలను అద్భుతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరానికి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఇవ్వాలని, చారిత్రక, సాంస్కృతిక నగరంగా రాజమహేంద్రవరాన్ని గుర్తించాలని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కి విజ్ఞప్తి చేశారు. అంతేగాక రాజమహేంద్రవరానికి మరింత ప్రోత్సాహం అందించి మెరుగైన నగరంగా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కోరారు. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాలను టూరిజం హబ్ గా ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీ పురందేశ్వరిని మంత్రి దుర్గేష్ కోరారు. రాజమహేంద్రవరం చరిత్ర, సంస్కృతిని పునరుజ్జీవింపజేయాలని ప్రజలను కోరారు.

### అఖండ గోదావరి ప్రాజెక్టు కోసం మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ పురందేశ్వరి ఎనలేని కృషి – రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ తొలిసారి రాజమహేంద్రవరం విచ్చేసిన పొలిటికల్ స్టార్ పవన్ కళ్యాణ్ కు స్వాగతం తెలిపారు. ఏడాది సుపరిపాలన సభతో కూటమి ప్రభుత్వ భవిష్యత్ కార్యాచరణ ఏంటో తెలిపామని, అనంతరం కూటమి శ్రేణుల్లో ఉత్సాహం నెలకుందని, ప్రజల్లో బలమైన విశ్వాసం ఏర్పడిందన్నారు. మరో 15ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నదే తమ ధ్యేయమన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ప్రజల దశాబ్దాల కల అయిన అఖండ గోదావరి ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు కోసం మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ పురందేశ్వరి ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు.రూ.22కోట్లతో గోదావరి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నిర్మాణాత్మకమైన అభివృద్ధితో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీ, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మలరామానాయుడు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, బొలిశెట్టి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ,చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకటరాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ముప్పిడి వెంకటేశ్వర రావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్పీ డి. నరసింహ కిషోర్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డు చైర్మన్‌కు జనసేన ఘన సన్మానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బద్ది రామారావు సతీమణి, శంఖవరం మండల ప్రజా పరిషత్తు మాజీ అధ్యక్షురాలు, పత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ బద్ది మణిని శంఖవరం మండల జనసేన ఘనంగా సన్మానించింది. విజయవాడ రైల్వే డివిజన్ వినియోగదారుల సలహా మండలి సభ్యుడు గొర్లి నాగేశ్వరరావు, జిల్లా టెలి కమ్యూనికేషన్స్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి నల్లల రామకృష్ణ కలిసి నెల్లిపూడిలోని బద్ది మణి రామారావు దంపతుల స్వగృహానికి గురువారం వెళ్ళి వారు ఇరువురినీ సన్మానించారు. పత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గా బద్ది మణిని ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మార్కెట్ యార్డు చైర్మన్ బద్ది మణి, మిగతా పాలకవర్గ సభ్యులూ ఆదివారం 22 న అన్నవరంలోని ఓ ప్రైవేట్ శుభకార్యాల నిర్వహణా వేదికలో వారి పదవీ స్వీకార ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా బద్ది మణి, రామారావుని జనసేన నేతలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ దంపతులకు శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. పూల గుత్తెలను, జ్ఞాపికలను బహూకరించి తమ అభిమానాన్ని ప్రకటించు కున్నారు. విజయవాడ రైల్వే డివిజన్ వినియోగదారుల సలహా మండలి సభ్యులు గొర్లి నాగేశ్వరరావు, జిల్లా టెలి కమ్యూనికేషన్స్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ, జిల్లా జనసేన కార్యదర్శి నల్లల రామకృష్ణలకు బద్ది మణి, రామారావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## పి.ఆర్.కాలేజ్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగించకుండా అవగాహనకార్యక్రమం....



**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్ :** అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో గురువారం పిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మత్తుపదార్థాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నారావు మత్తుపదార్థాల నుండి యువతను దూరంగా ఉంచే విధంగా విద్యార్థులలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రధాన అతిథిగా హాజరైన త్రీ టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ కేవీఎస్ సత్యనారాయణ మత్తుపదార్థాల వాడకంపై చట్టపరమైన మరియు సామాజిక భయంకర ఫలితాల గురించి స్పష్టంగా వివరించారు. గౌరవ అతిథులుగా హాజరైన పిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కె అంజనేయులు అలయన్స్ క్లబ్ చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందించి, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. పూర్వ జిల్లా గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి మాదక ద్రవ్యాల వలన వ్యక్తిగత, సామాజిక జీవితంలో వచ్చే నష్టాలపై వివరించారు. కార్యక్రమ సమన్వయకర్త ఆర్ రవి శంకర్ పట్నాయక్, క్లబ్ వ్యవస్థాపకులు దిలీప్ కుమార్ సదనాని, సీనియర్ అడ్వకేట్ సునీల్ కుమార్ తదితరులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకానికి సంబంధించిన చట్టపరమైన పరిణామాలు గురించి వివరించి, యువతను మేల్కొలిపేలా ప్రసంగించారు. అతిథులకు క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నారావు, సభ్యులు శాలువా, పుష్పహారాలు, మెమెంటోలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ సభ్యులు అధ్యాపక సిబ్బంది యాదవిలి మురళీధర్, కుడిపూడి వెంకటేశ్వర, క్లబ్ కార్యదర్శి దులుపుడి రామకృష్ణ, కోశాధికారి దామిశెట్టి శ్రీనివాసరావు, జి శ్యాం ప్రసాద్ రెడ్డి, సిహెచ్ జాన్ శామ్యూల్, జి పావని, ఎస్వివిఎల్జి వర్మ, ఎం వెంకటేశ్వర్లు, ఎం కృష్ణరావు, డివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఇంటింటికి రేషన్ అభినందనీయం...



**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్** చౌక ధరల దుకాణాలకు వెళ్లి బియ్యం వగైరా రేషన్ సరుకులను 65 ఏళ్లు పైబడిన వృద్ధులు తెచ్చుకోవడం కష్టమనే భావంతో రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల ద్వారా ఇంటింటికి రేషన్ పంపిణీ చేయడం అభినందనీయమని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలనే ఉన్నత ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం తదితర నిత్యవసర సరుకులను అందిస్తుందన్నారు. మొన్నటిదాకా రేషన్ వాహనాల ద్వారా సరుకులు అందించేదని ఇటీవల ఆ విధానాన్ని రద్దుచేసి చౌక ధరల దుకాణాల ద్వారా ప్రతి నెల ఒకటి నుండి 15 వ తేదీ వరకు సరుకులు అందిస్తుందన్నారు. జూలై నెలకు సంబంధించి ఇచ్చే బియ్యాన్ని ఐదు రోజులు ముందుగానే 65 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్ ఇంటి వద్ద అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమని బుద్ధరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రవిశంకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి... డాక్టర్ అడ్డాల సత్యనారాయణ..




**కాకినాడ.సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరిగింది. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్య భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆదిత్య డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ యువత మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు వ్యక్తిగత, కుటుంబ జీవనాన్ని అధోగతి పాలు చేస్తాయని అన్నారు. విద్యార్థి యువత ఆరోగ్య భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోస్టర్లు తయారు చేసిన విద్యార్థులను డాక్టర్ అడ్డాల అభినందించారు. అనంతరం కాకినాడ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. భానుగుడి కూడలి వద్ద జరిగిన మానవహారంలో పాల్గొని,మాదకద్రవ్యాల వ్యతిరేకతకు మద్దతుగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐ డి ఏ, ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి,అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వరరావు, సీనియర్ వాలంటీర్ శ్రీ కళ్యాణ్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## దంతవ్యాధులను నివారించడానికి బ్రష్ చేయాలి....

డాక్టర్ అడ్డాల సత్యనారాయణ....



**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్** దంత క్షయం, చిగుళ్ల వ్యాధిని నివారించడం కోసం క్రమం తప్పకుండా రెండు పూటలా బ్రష్ చేయాలని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ఐడిఏ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో జాతీయ టూత్ బ్రష్ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దంత సమస్యలను నివారించడం కోసం క్రమం తప్పకుండా రెండు పూటలా బ్రష్ చేయడం, ఫ్లాసింగ్ పాత్రపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవ లక్ష్యమన్నారు . ప్రకాశవంతమైన, ఆరోగ్యకరమైన చిరునవ్వు కోసం బ్రష్ చేయాలని అన్నారు. అదే విధంగా ఏది తాగినా, ఏది తిన్నా మంచినీటితో నోటిని పుక్కులించాలని అన్నారు. అన్ని వయసుల వారు తమ నోటి ఆరోగ్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ అడ్డాల తెలిపారు. అనంతరం టూత్ బ్రష్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఈడి ఎంట్రన్స్ టెస్ట్ లో కాకినాడ జిల్లా అభ్యర్థి స్టేట్ టాపర్



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ డెస్క్:** కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన యువతీ మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎంట్రన్స్ టెస్ట్ లో పాల్గొని నూటికి నూరు శాతం మార్కులతో స్టేట్ మొదటి ర్యాంకు ఓలేటి మైథిలి సాధించారు. మొదటి ర్యాంకు సాధించిన మైథిలిని స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కాజులూరు మండల ప్రజానీకం ప్రశంసలతో అభినందించారు. ఉన్నత విద్యను అభ్యసించాలని ఉద్దేశంతో ఈ ఎంట్రెన్స్ టెస్ట్ లో పాల్గొని మొదటి ర్యాంకు సాధించినందుకు సంతోషంగా ఉందని మైథిలి మీడియాతో అన్నారు.

## తురగా సూర్యారావుకు విశిష్ట ప్రతిభారత్న పురస్కారం



**కాకినాడ సిటీ: విశ్వం వాయిస్ న్యూస్** ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ స్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ ఈఎస్ నారాయణ మాస్టారు ప్రధాన కార్యదర్శి ఈ సూర్య తేజ శుభ్రం మాస్టర్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్, స్వరోవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో సేవా స్వర్ణం నుండి డాక్టర్ ఎన్టీఆర్ కళారత్నం డాక్టర్ ఎన్టీఆర్ విద్యా భూషణ్ విశిష్ట ప్రతిభారత్న పురస్కారాల మహోత్సవం జరిగినది. సభాధ్యక్షులుగా మందడి కృష్ణారెడ్డి, ముఖ్యఅతిథిగా దైవజశర్మ పాల్గొన్న సభలో కాకినాడకు చెందిన రిటైర్డ్ పోస్ట్ మాస్టర్, నటుడు సామాజిక వేత్త తురగా సూర్యారావుకి విశిష్ట ప్రతిభారత్న అవార్డు 2025 అందజేశారు. ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ స్థాపక అధ్యక్షులు మాస్టర్ కి కృతజ్ఞతలు చెబుతూ అనేకమంది కళాకారులు వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి అవార్డులు ఇవ్వడం పట్ల అభినందనలు తెలిపారు. అవార్డు పొందిన సూర్యారావును పోస్టల్ పెన్షనర్స్ పోస్టల్ ఎంప్లాయిస్ కళాకారులు అభినందించారు.

# మాదకద్రవ్యాలను వ్యతిరేకిస్తూ నినాదాలు, ప్లకార్డులతో భారీ ర్యాలీ






**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లాను మాదక ద్రవ్యాల రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ ధృడ సంకల్పం చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ప్రజలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినం పురస్కరించి గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలో యువతను, సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ నిర్మూలనపై జన చైతన్య కార్యక్రమాలను వివిధ ప్రభుత్వ శాఖలు, విద్యార్థులు, పుర ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించారు. ఇందులో భాగంగా తొలుత స్థానిక జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయం నుండి భానుగుడి కూడలి వరకూ మాదక ద్రవ్యాలను వ్యతిరేకిస్తూ నినాదాలు, ప్లకార్డులతో నిర్వహించిన భారీ ర్యాలికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భానుగుడి కూడలిలో నిర్వహించి, విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ఉద్యోగులతో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు, సమాజానికి పెను ముప్పుగా పరిణమిస్తున్న మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాలు, రవాణాను సమూలంగా అరికట్టవలసిన భాద్యత అందరిపై ఉందన్నారు. డ్రగ్స్ సేవన, విక్రయాలకు సంబంధించిన నేరాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని, విద్యార్థులెవరైనా తెలిసోతెలియకో వీటికి పాల్పడితే వారి పాఠశాల లేదా కళాశాలలో అందరి ముందు పేరెడ్ చేయిస్తామన్నారు. తమను, తమ కుటుంబాలను ఛిద్రం చేసే డ్రగ్స్ వినియోగం ఆత్మహత్యా సదృశం మని యువత గ్రహించి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. తమ సంస్థ పరువు పోతుందని కళాశాలు డ్రగ్స్ నేరాలను దాచిపెడితే వాటిని మూయించి వేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులెవరికైనా డ్రగ్స్ వినియోగం, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే 1972 లేదా 14405 టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్లకు గాని, 9494933233 వాట్సాప్ నెంబరుకు గాని, వెంటనే తెలియచేయాలని, అటువంటి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అంతేకాక సమాచార టిప్ లు, క్లూలు తెలియజేసిన ఒకరికి జూలై నెల నుండి నెలలో ఒకసారి 50 వేల రూపాయల బహుమతి, ప్రసంసాపత్రం అందజేస్తామని కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలో పోలీస్, ఎక్సైజ్, ఈగిల్ విభాగాలు గత సంవత్సర కాలంలో చేసిన ప్రశంసనీయమైన కృషి కారణంగా మాదక ద్రవ్య సంబంధింత నేరాలను సమర్ధవంతంగా నియంత్రించగలిగామన్నారు. జిల్లాలో నిర్వహించిన ఈ దాడులలో 139 మంది ముద్దాయిలపై 46 కేసులు నమోదు చేసి 2 కోట్ల 60 వేలు విలువైన 2060 కిలోల గంజాయిని సీజ్ చేయడం జరిగిందన్నారు. అలాగే మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు గత యేడాది కాలంలో 747 అవగాహనా సదస్సులు నిర్వహించి 47,158 మంది విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలకు డ్రగ్స వల్ల ప్రమాదం, ఎన్డిపిఎస్ చట్టం గురించి వివరించడం జరిగిందని తెలిపారు. మాదక ద్రవ్యాలకు నో చెబుదాం, భవిష్యత్తును కాపాడుదామని జిల్లా కలెక్టర్ యువతకు, జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి.బిందుమాధవ్ ప్రసంగిస్తూ ప్రపంచాన్ని పీడిస్తున్న డ్రగ్స్ దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంగా ఐక్యరాజ్య సమితి 1987లో సకల్పం చేపట్టి 1989 నుండి ఏటా జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినంగా పాటిస్తోందన్నారు. యువత డ్రగ్స్ కు బానిసగా మారితే దేశ భవిత ప్రమాదంలో పడుతుందని, ప్రోద్భలం వల్లగాని, సరదాగా గాని ఎవరూ వాటి జోలికి పోవద్దని ఆయన కోరారు. మాదక ద్రవ్యాల నిర్మూణ చట్టాలు అత్యంత కఠినమైనవని స్వల్ప పరిమాణంలో డ్రగ్స్ తో దిరికినా 6 నెలల జైలు శిక్ష పడుతుందని, దానితో యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని హెచ్చరించారు. జిల్లాలో డ్రగ్స్ సంబంధిత నేరాలను అరికట్టడంతో పాటు మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి డిఅడిక్షన్, రిహాబిలిటేషన్ కు కూడా చర్యలు గైకొంటున్నామని ఎస్పి తెలిపారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కేవలం ప్రభుత్వం, అధికారులదే భాద్యత కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ గట్టి సంకల్పంతో ఈ కృషిలో భాగస్వాములు కావాలని కోరారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ జిల్లాలో గత 5 ఏళ్ల కాలంలో ఆందోళనకర స్థాయిలో సాగిన గంజాయి, మత్తుపదార్థాల నేరాలను అదుపు చేయడంలో పోలీసులు చేసిన సేవలను ప్రశంసించారు. డ్రగ్స్ గురించి సమాచారం తెలిసిన ఎవరైనా వెంటనే సమాచారం అందించి పోలీసులకు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ రేణుక, జిల్లా ఎక్సైజు సూపరింటెండెంట్ కృష్ణకుమారి, డిఆర్ఓ జె.వెంకట్రావు, డియంహెచ్ఓ డా.జె.నరశింహనాయక్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. లావణ్యకుమారి, ఐఎంఏ ప్రెసిడెంట్ డా.యం.పవన్ కుమార్, డ్రగ్స్ నోడల్ అధికారి డా.వరప్రసాద్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

# పవన్‌కు పుష్పగుచ్ఛంతో బత్తుల ఘనస్వాగతం

**- పవన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బొడ్డు**

**కోరుకొండ,విశ్వం వాయిస్ న్యూస్:** జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు మధురపూడి విమానాశ్రయంలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు ఘన స్వాగతం పలికారు. గురువారం కేంద్ర సాంస్కృతి, పర్యాటకశాఖ మంత్రివర్యులు గజేంద్ర సింగ్ సికావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పర్యాటకశాఖ ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్ శంకుస్థాపన, బొమ్మూరు సైన్ సెంటర్,దివాన్ చెరువు వద్ద ఫారెస్ట్ అకాడమీ ప్రారంభోత్స నిమిత్తం మధురపూడి విమానాశ్రయానికి విచ్చేశారు. వీరికి రాష్ట్ర పర్యాటకశాఖ మాత్యు లు కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి,రాష్ట్ర నీటి పారుదల జిల్లా ఇన్చార్జిమంత్రి నిమ్మల రామానాయుడు, అనపర్తి సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చి చౌదరి, నీరుకొండ వీరన్న చౌదరి,కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పి నరసింహ కిషోర్,పలువురు ఎన్డీఏ నాయకులు, వివిధ శాఖల అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు.





# పచ్చదనం అటవీప్రాంతాల అభివృద్ధి ఎన్డీఏ లక్ష్యం





**కోరుకొండ,విశ్వంవాయిస్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో 23శాతం పచ్చదనంతో అటవీప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు నడుస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.గురువారం దివాన్ చెరువు వద్ద అటవీశాఖ శిక్షణాకేంద్రం శాశ్వత భవనానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో అటవీ అకాడమీ శిక్షణకేంద్రం శాశ్వత భవనానికి 18కోట్లతో శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామన్నారు. భవిష్యత్తు తరాల కోసం పచ్చదనం కలిగిన ప్రాంతాల్ని అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రములో పచ్చదనాన్ని 23శాతం పెంచాలనే సంకల్పంతో క్యాబినెట్‌లో


### పవన్ కళ్యాణ్
### పవన్ చొరవతోనే అటవీశిక్షణా కేంద్రం
### ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

నిర్ణయించమని,తొలిదశలో 50శాతం మేరకు లక్ష్యాలను సాధించేందుకు కార్యాచరణ చేపట్టమన్నారు. రాజమహేంద్రవరంలో 18కోట్ల 34లక్షలతో అటవీశాఖ శాశ్వత శిక్షణాభవనానికి శంకుస్థాపన చేసామన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ లకు పవన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ కేంద్రం ద్వారా అడవులు స్థిరంగా నిర్వహించ డానికి,పచ్చదనం పెంచడం పై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్య మన్నారు.అటవీ అధికారులకు , ఫ్రంట్ లైన్ సిబ్బందికి నైపుణ్య అభివృద్ధిఈ శిక్షణా కేంద్రం దోహదపడు తుందన్నారు. అనంతరం బత్తుల మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఫారెస్ట్ అకాడమీ తొలి మెట్టు అన్నారు. త్వరలో నియోజకవర్గంలో ఐటీ, పారిశ్రామిక పార్కులతో పాటు నరసన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్,ఎమ్మెల్యేలు బుచ్చియ్య చౌదరి,బత్తుల బలరామకృష్ణ,రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి,జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి,ఎస్పీ డి.నరసింహా కిషోర్, బత్తుల వెంకటలక్ష్మి,అటవీశాఖ ఉన్నతాధికారులు,విసి అండ్ ఎండి, ఎపిఎఫ్‌డిసి డాక్టర్ ఆర్ పి ఖజురియా,ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక రంగంలో విజ్ఞాన కేంద్రం మైలురాయిగా నిలుస్తుంది

### సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి షెకావత్, డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్
### రాజమహేంద్రవరం విజ్ఞాన కేంద్రానికి స్వామి జ్ఞానానంద పేరు పరిశీలన







**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** సైన్స్ రంగంలో విశేష పరిశోధనలు చేసిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గం గొరగనమూడి వాసి స్వామి జ్ఞానానంద పేరును రాజమహేంద్రవరం విజ్ఞాన కేంద్రానికి పెట్టాలని యోచిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. రూ.15 కోట్ల 20 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన రాజమహేంద్రవరం విజ్ఞాన కేంద్రాన్ని గురువారం కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , రాజమహేంద్రవరం లోక్ సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజమహేంద్రవరం గ్రామీణ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తో ఇతర ప్రజా ప్రతినిధులుతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని పెంచడానికి ఈ విజ్ఞాన కేంద్రం దోహదం చేస్తుందని తెలిపారు. విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం ఈ విజ్ఞాన కేంద్రానికి ఆకృతిని (డిజైన్) అందించిందని, కేంద్ర సాంస్కృతిక శాఖకు చెందిన నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం (ఎన్ సి ఎస్ ఎం) సహకారంతో నిర్మించినట్లు తెలియజేశారు. రాష్ట్రంలో ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో శాస్త్ర సాంకేతిక రంగంలో ఈ విజ్ఞాన కేంద్రం ఒక మైలురాయిగా నిలిచిపోతుందని చెప్పారు. విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోది, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్రమంత్రి షెకావత్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సాంస్కృతిక రాజధాని గా తనదైన ముద్ర ఉన్నట్లు తెలిపారు. ఇక్కడ విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించడం ఆనందదాయకమని చెప్పారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం సంస్థ ఆధ్వర్యంలో నిర్మించినట్లు తెలిపారు. ప్రస్తుత కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) యుగంలో ఈ విజ్ఞాన కేంద్రం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.భారతదేశాన్ని ఈ అమృతకాల సమయంలో అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్న ప్రధాని నరేంద్ర మోదీ కల నెరవేరడానికి కూడా ఇటువంటి విజ్ఞాన కేంద్రాలు ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. రాజమహేంద్రవరం విజ్ఞాన కేంద్రానికి సంబంధించిన బ్రోచర్ ను ఇతర అతిథులతో కలిసి కేంద్రమంత్రి ఆవిష్కరించారు. అంతకుముందు అతిథులంతా విజ్ఞాన కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించారు.

**పరిశీలించిన ప్రధాన గ్యాలరీలు:**
నీటి వనరుల గ్యాలరీ – నీటి వనరుల సమస్యలు మరియు పరిరక్షణ
ఫన్ సైన్స్ గ్యాలరీ – విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉండే ప్రయోగాత్మక ప్రదర్శనలు
తారామండల (ప్లానిటేరియం) – గ్రహాల అండ్ ఖగోళ విజ్ఞానంపై డిజిటల్ అనుభవం
ఇన్నోవేషన్ హబ్ – విద్యార్థుల ఆవిష్కరణలకు సహకరించే కేంద్రం
భారతదేశం – 75 సంవత్సరాల సైన్స్ – టెక్నాలజీ ప్రదర్శన
యాక్టివిటీ హాల్ – వర్క్‌షాప్‌లు, డెమో కార్యక్రమాల ప్రదర్శన

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నేషనల్ సెంటర్ ఫర్ సైన్స్ మ్యూజియం డైరెక్టర్ జనరల్ ఏడి. చౌదరి, విఐటిఎం డైరెక్టర్ సాజూ భాస్కరన్,జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్. చిన్న రాముడు,ఏపీ సి ఓ ఎస్ టి మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ డా. కె. శరత్ కుమార్, డైరెక్టర్ శ్రీనివాస్,రాజమహేంద్రవరం ఆర్డీవో కృష్ణ నాయక్, తూర్పుగోదావరి జిల్లా జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణు గోపాలరావు, జడ్పీ సీఈవో లక్ష్మణరావు పాల్గొన్నారు.

# జీ తెలుగులో సూపర్ హిట్ సినిమా 'తండేల్'..
# ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు..

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్లో ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ మూవీ 'తండేల్' ని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన చక్కని ప్రేమకథ 'తండేల్' ఈ ఆదివారం (జూన్ 29) సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో మాత్రమే! చందూ మొండేటి దర్శకత్వంలో బన్నీవాసు నిర్మించిన 'తండేల్' సినిమా ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్పై రూపొందింది. ఈ సినిమా 2018లో శ్రీకాకుళం చేపల వేటగాళ్ల జీవితాల్లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కింది. మనసుని హత్తుకునే ప్రేమకథతోపాటు యాక్షన్, దేశభక్తి నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా కథ రాజు (నాగ చైతన్య) అనే చేపల వేటగాడు, అతని బాల్య స్నేహితురాలు సత్య (సాయి పల్లవి) జీవితాలతో ముడిపడి ఉంటుంది. ఒక భయంకర తుఫాను కారణంగా రాజు వెళ్లిన బోటు విదేశీ జలాల్లోకి చేరడంతో అతను పాకిస్థాన్ అధికారుల చేతిలో బందీ అవుతాడు. పాకిస్థాన్ నుంచి రాజు ఎలా తిరిగి వచ్చాడు? రాజుని విడిపించడానికి సత్య ఏం చేసింది? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారమయ్యే 'తండేల్' సినిమా చూడాల్సిందే! ఈ సినిమాలో నాగ చైతన్య తన కెరీర్‌లోనే అత్యుత్తమ నటనను ప్రదర్శించగా, సాయి పల్లవి నటన ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ప్రధానపాత్రల్లో నటించగా, పృథ్వీరాజ్, కల్పలత, కరుణాకరన్ ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. ఈ ఆదివారం ప్రసారమయ్యే 'తండేల్' సినిమాని కుటుంబసమేతంగా మీ జీ తెలుగు వేదికగా తప్పకుండా చూడండి! అంతేకాదు, జీ తెలుగు తన ప్రేక్షకులకు అదిరిపోయే బహుమతులు గెలుచుకునే అవకాశం కల్పిస్తోంది. తండేల్ మూవీ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సందర్భంగా రేడియో సిటీతో కలిసి 'జీ తెలుగు–రేడియో సిటీ తండేల్ కాంటెస్ట్'ని రన్ చేయబోతోంది. శ్రోతలు ఈ కాంటెస్ట్లో పాల్గొనాలంటే సాయంత్రం జూన్ 24 నుండి 28 వరకు సాయంత్రం 7 నుంచి 8 గంటల సమయంలో రేడియో సిటీలో తండేల్ సినిమా గురించి అడిగే ప్రశ్నలకు 9586060601 వాట్సాప్ ద్వారా సమాధానాలు




పంపించాలి. ఈ కాంటెస్ట్లో గెలుపొందిన విజేతలను జూన్ 29న సాయంత్రం 6 గంటల నుంచి తండేల్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారు. ఇంకెందుకు ఆలస్యం..మీరూ పోటీలో పాల్గొనండి, అదిరిపోయే బహుమతులు గెలుచుకోండి!

## ఆర్యాపురంలో యాని ఫ్రాంక్‌కు ఘన నివాళులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దివంగత ముత్యాల ముత్యాల రాయుడు మిత్రమండలి, మేడా మహా మిత్రమండలి మరియు ముత్యాల రాయుడు మిత్రమండలి వాట్సాప్ గ్రూపుల సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత ది డైరీ ఆఫ్ ఎనీ ఫ్రాంక్ పుస్తక రచయిత ఎనీ ఫ్రాంక్ 96వ జయంతి వేడుకలు రాజమహేంద్రవరం ఆర్యాపురంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ప్రోగ్రెసివ్ అడ్వకేట్స్ ఫోరం కన్వీనర్ సుంకర వెంకట భాస్కర రంగారావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మేడా శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. యువ న్యాయవాది నామన సీతారాం విశిష్టత పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండవ ప్రపంచ యుద్ధంలో యూదులను ఊచ కోత కోసిన జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ చిత్రపటాలను చెప్పులతో కొట్టి దగ్ధం చేశారు. కడియం మండలం మాధవరాయుడుపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ సమాజ సేవకులు అన్నం దేవుల సత్యనారాయణమూర్తి తొలుత స్వాగతం పలికి చివరిగా వందన సమర్పణ చేశారు.

## పవన్ కళ్యాణ్ మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ లో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్ శంకుస్థాపన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ని మధురపూడి విమానాశ్రయంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, ఘనస్వాగతం పలికారు.

## పెందుర్తికి రాష్ట్ర సచివాలయంలో చాంబర్ కేటాయింపు పట్ల హర్షం



**సీతానగరం,విశ్వంవాయిస్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యక్రమాల కోఆర్డినేటర్ గా నియమితులైన పెందుర్తి వెంకటేష్ కు గురువారం రాష్ట్ర సచివాలయం ప్రత్యేక ఛాంబర్ కేటాయించారు .ఈ మేరకు అధికారిక ఆదేశాలు జారీ అయ్యాయి.పెందుర్తి వెంకటేష్ కు రాష్ట్ర సచివాలయంలో చాంబర్ కేటాయించడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది రాజానగరం నియోజకవర్గానికి దక్కిన గౌరవమని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో నేరుగా అనుసంధానమై ఉండే ఈ పదవి నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సీతానగరం మండల టిడిపి యువత అధ్యక్షులుగా గూడపాటి బాబి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గూడపాటి బాబి సీతానగరం మండలం తెలుగుదేశం యువత అధ్యక్షులుగా ఇంటి కావడం పట్ల పుక్కాల శ్రీనివాస్, సింగవరం పంచాయతీ ప్రెసిడెంట్ సంగాన చిన పోసీయ్య పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామచంద్రపురం నియోజకవర్గంలో రాజకీయ రచ్చ

- వైసీపీ వర్సెస్ కూటమి నాయకులు
- వలస వెళ్లిన వాళ్ళతోనే ప్రెస్ మీట్
- కుటమి పార్టీలో సీనియర్ నాయకులు సైలెంట్ ఎందుకో
- అధికారం ఎక్కడ ఉంటే అక్కడ పూటకో పార్టీ మారిన వాళ్ళు ప్రశ్నిస్తే ప్రతిపక్షం వెనకడుగు వెయ్యదు
- పిల్లి బోస్ 40 ఏళ్ళలో అధిహృద్ధి లెక్కలులో చూపిస్తాం
- అవకాశం కోసం పార్టీలో పనిచేయం.ఆత్మభిమానంతోనే కార్మికులా పనిచేస్తాం
- నియోజకవర్గ వైసీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం నియోజకవర్గంలో ఇటీవల కూటమి నాయకులు మీడియా సమావేశంలో మాజీ మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మరియు తనయుడు రామచంద్రపురం వైసీపీ ఇంచార్జ్ సూర్యప్రకాష్ పై చేసిన వ్యాఖ్యాలును త్రివ్రంగా ఖండించిన నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు. ఈ విషయంపై రామచంద్రపురం పట్టణ వైసీపీ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులు పూటకో పార్టీ మారి,వారి స్వలాభం కోసం అధికార పార్టీ ముసుగు వేసుకొని మాట్లాడుతున్నారని నియోజకవర్గ వైసీపీ కార్యకర్తలు వాదన. అయితే ఏదైయితే కూటమి నాయకులు విమర్శలు చేసారో వాటికి మా దగ్గర సమాధానం ఉందన్నారు. అలానే రామచంద్రపురం నియోజవర్గంలో పిల్లి సుభాష్ చంద్రబోస్ కుటుంబాన్ని విమర్శించే స్థాయి ఎవరికీ లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా విఫలమైందని ప్రజా సంక్షేమంలో వైసీపీ పార్టీకి సరిపోదని విమర్శించారు.కె గంగవరం,కాజులూరు, రామచంద్రపురం నియోజవర్గ దళిత నాయకులు మరియు ఇదే సమావేశంలో బీసీ నాయకులు వాసంశెట్టి శ్యామ్ తదితరులు మాట్లాడుతూ స్థాయి మరచి మాట్లాడడం తగదని పిల్లి బోస్ కుటుంబాన్ని విమర్శించేముందు మీ స్థాయి ఏమిటో తెలుసుకోవాలని ఆయా బీసీ నాయకులకు సూచించారు. నేడు రాజకీయ భవిష్యత్తు అనుభవిస్తున్నారో వాలందరకు గత కొన్నేలుగా రామచంద్రపురం నియోజకవర్గం రాజకీయ ముఖ్య నేతలుగా ఉన్నటివంటి తోట త్రిమూర్తులు,పిల్లి సుభాష్ చంద్రబోస్ లకు ముఖ్య అనుచరులుగా ఉంటూ చెల్లిబోయిన వేణుగోపాల్ కృష్ణ గెలిచిన తరువాత కూడా మళ్ళీ వీళ్ళే ఉన్నారనే విష్యం మరచిపోయి నేడు కూటమి నాయకులు అని చెప్పుకుంటూ విమర్శలు చేస్తుంటే హాస్యపదంగా ఉందన్నారు. మాజి మంత్రి వేణు దగ్గర ఉంటూ ఆయనను నియోజకవర్గం నుండి పంపించేసారని,అలానే రానున్న రోజులలో మంత్రి సుభాష్ కూడా అలానే చేస్తారని,ఆది గ్రహించి మంత్రి సుభాష్ తెలుసుకోవలని సందేశం ఇచ్చారు. రామచంద్రపురం నియోజకవర్గంలో గత కాలంలో అభివృద్ధి జరిగిందో లేదో అని కూటమి పార్టీలో సీనియర్ నాయకులు తెలుసని,అందుకే వారు ప్రెస్ మీట్ లో గాని, బహిరంగంగా గాని మాటలాడటం లేదన్నారు.ఒక వేల కూటమి పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడితే అందుకు ఆధారాలుతో సహా ఎక్కడకి రమ్మని చెప్పినా వచ్చి ప్రజలు ముందు ఉంచుతామఅన్నారు.రాజకీయ ఓనమాలు నేర్పిన నాయకులను ఎక్కడ పుట్టారో అనడం చాలా బాధాకరమైన విషయం అని,అలాంటి మాటలు మాట్లాడేటప్పుడు ఒక సారి ఆలోచించాలన్నారు. నిజానికి ప్రస్తుత రామచంద్రపురం నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మన ప్రదేశం కాకపోయినా ప్రజలు తీర్పుని గౌరవించామని,అధికారం ఉంది కాబట్టి నియోజకవర్గంలో మంచి పరిపాలన చేసి ప్రజలు యొక్క మన్నులు పొందాలన్నారు. అలానే పూటకో పార్టీలు మారె ప్రసక్తే లేదని మా నాయకులు వెంటే ఉంటామని,కూటమి ప్రభుత్వం ప్రజలుకు ఇచ్చిన హామీలును వెంటనే అమలు చేయాలనీ, లేకపోతే ప్రజలు పక్షాన ప్రతిపక్షం పాత్రలో ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు.

## తోటి కార్మికుడికి ఆర్థిక సహాయం చేసిన క్రేన్ ఓనర్స్ ఆపరేటర్స్



**అమలాపురం: టౌన్, విశ్వ వాయిస్ న్యూస్** గత పది సంవత్సరాల క్రితం జరిగిన ఒక ప్రమాదంలో పూర్వం క్రేన్ ఆపరేటర్ అయినా మామిడి శెట్టి శ్రీనివాసరావు వయసు 43 రెండు కాళ్లు వెన్నుముక పూర్తిగా చెడిపోవడం వల్ల మంచానికే పరిమితమై ఉన్నారు. వారి ఆర్థిక, మానసిక పరిస్థితి తెలుసుకొని గోదావరి క్రేన్ ఓనర్స్ ,ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి 50000 రూపాయిలు ఆర్థిక సాయం వారి నివాసంలో అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు ఉపాధ్యక్షులు బొంతు గణేష్ కుమార్, సీనియర్ నాయకులు మల్లాడి సుదర్శన్, బొక్క తిరుపతి, వెంకన్న సలహాదారుడు పినపాల శరత్ తదితరులు పాల్గొన్నారు. శరత్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థలు శ్రీనివాసరావు కుటుంబానికి ముందుకొచ్చి సాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచనలు ఇచ్చారు, ఈ కార్యక్రమానికి ఆర్థిక సాయం చేసిన ప్రతి ఆర్థిక దాతకి ధన్యవాదాలు తెలియజేశారు

# ముమ్మిడివరంలో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నరసాపురం నియోజకవర్గ పరిశీలకు గుత్తుల సాయి**

**ముమ్మిడివరం విశ్వం వాయిస్ న్యూస్** ముమ్మిడివరం సీఐ ఎం మోహన్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గురువారం డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంలో కూటమి నాయకులు తో కలిసి మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద పాల్గొని మాట్లాడారు.. యువత డ్రగ్స్ కు బానిసలు కాకుండా వారి విలువైన జీవితాలను తమ కుటుంబాలతో పాటు సమాజహితానికి వినియోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మరియు నరసాపురం నియోజకవర్గ పరిశీలకులు గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, అర్థాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ,ముమ్మిడివరం ఎస్సై డి .జ్వాలా సాగర్ , ఐ పోలవరం ఎస్సై ఎం వివి రవీంద్రబాబు, కాట్రేనికోన ఎస్సై అవినాష్ , బి శ్రీ గణిత, ఎం గంగభవాని, కె రామ్ కుమార్ , ఎస్ శేషుబాబు, గొల్లపల్లి గోపి, యాళ్ల ఉదయ్ , నడింపల్లి శ్రీనివాసరాజు,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు,యువత, పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు...

**ఎమ్మెల్యే వేగుళ్ల...**




**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్** విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే వారి బంగారు భవిష్యత్తు అంధకారం అవుతుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు హెచ్చరించారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండపేట టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని ముఖ్య అతిథిగా ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది విద్యార్థులు సరదాకు మాదక ద్రవ్యాలను ఉపయోగించడం ప్రారంభించి చివరకు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకసారి అలవాటు పడితే వారు మళ్లీ మామూలు జీవితం వైపు తిరగలేరన్నారు. డబ్బు కోసం నేరాలకు కూడా పాల్పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మాదక ద్రవ్యాల ప్రభావం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మందు, గంజాయి వంటి వ్యసనాల నుండి పిల్లలను దూరంగా ఉంచాలని, వారి అలవాట్లను ఎప్పటికప్పుడు గమనించాలని చెప్పారు. మండపేట టౌన్ సీఐ డి. సురేష్ పర్యవేక్షణలో, ఎస్ఐ చంటి నేతృత్వంలో నిర్వహించిన ర్యాలీలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## హనీమూన్ తరహా మర్డర్‌ను ఆపేసిన పోలీసులు

**పాట్నా :** మేఘాలయ హనీమూన్ మర్డర్ సీన్ గుర్తుంది కదా. యాజిటీజ్ అట్లాంటి సీనే.. బీహార్‌లో రిపీట్ అయింది. ప్రేమ.. పెళ్లి.. హత్య.. కారణం.. ఇల్లీగల్ ఎఫైర్. అక్కడ రాజా రఘువంశీ హతమైనట్టే ఇక్కడ మరో వ్యక్తి కనుమరుగయ్యాడు. భార్యే సర్వస్వం అనుకున్నాడతను. ఆమె కోసం చెమటోడ్చి పనిచేశాడు. పైసా పైసా కూడబెట్టాడు. పతి ఇంత చేస్తే.. పత్ని చేసిందేంటి? ఆమె చేసిన నిర్వాకంతో సభ్య సమాజం షాకయింది. భర్తను గొంతు కోసి చంపింది. అయితే ప్లాన్ అంతా రివర్స్ కావడంతో ఆమెతోపాటు ఆమె ప్రియుడు కటకటాలపాలయ్యారు. అయితే ఎనిమిదేళ్ల వివాహేతర సంబంధం బయటపడటమే ఈ నేరానికి కారణమని పోలీసులు చెబుతున్నారు.బీహార్‌లోని రోహ్తాస్ జిల్లాలోని డెహ్రీ పట్టణంలో జరిగిన అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. రోహ్తాస్ పోలీస్ సూపరింటెండెంట్ రోషన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఆ మహిళ భర్త ఇటీవలే ఆమెకు వేరే వ్యక్తితో సంబంధం ఉందని గుర్తించాడు. ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాడు. దీంతో రెండు కుటుంబాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటు చేసుకున్నాయి.ఘర్షణ, అవమానంగా భావించిన ఆ మహిళ, ఆమె ప్రియుడితో కలిసి తన భర్తను చంపడానికి కుట్ర పన్నారని పోలీసులు తెలిపారు. కోల్‌కతాలో నివసిస్తున్న ఆమె ప్రియుడు జూన్ 22 రాత్రి తన సహచరుడితో కలిసి డెహ్రీకి తిరిగి వచ్చాడు. ఆ సాయంత్రం, కుటుంబం పడుకున్న తర్వాత, ఆ మహిళ ఇద్దరినీ ఇంట్లోకి అనుమతించింది. తన గదిలో భర్తను గొంతు కోసి చంపిందని పోలీసులు వెల్లడించారు.ఈ సంఘటన జరిగిన సమయంలో పక్క గదిలో నిద్రిస్తున్న దంపతుల కుమారుడు మేల్కొని పోలీసులకు సమాచారం అందించాడు. నిందితులు పారిపోవడానికి ప్రయత్నించగా, వారిలో ఒకరు పైకప్పు నుండి దూకి తప్పించుకోలేకపోయారు. స్థానికులు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు ముగ్గురు నిందితులు మహిళతోపాటు ఆమె ప్రియుడు, అతని సహచరుడిని సంఘటన స్థలంలో అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని రోహ్తాస్ పోలీస్ సూపరింటెండెంట్ రోషన్ కుమార్ తెలిపారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...




# డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ




**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్** పి. గన్నవరం త్రీ రోడ్ జంక్షన్ వద్ద మాదకద్రవ్యాల వ్యతిరేకంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం "గంజాయి ఆంధ్రప్రదేశ్" అనే మచ్చను తుడిచివేసి, "అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్"గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే దిశగా కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గంజాయి సాగు, రవాణా, వినియోగంపై ప్రత్యేకంగా మంత్రుల కమిటీ ఏర్పాటుచేసి నిత్యం పర్యవేక్షణ చేస్తోంది. అలాగే డ్రోన్లు, జిపిఎస్ ట్రాకింగ్, బ్లాక్‌చెయిన్ ఆధారిత సీసీ టీవీలను వినియోగించి గంజాయి నియంత్రణకు సాంకేతికంగా ముందంజ వేస్తోంది. గతంలో 1100 ఎకరాల్లో సాగవుతున్న గంజాయి, ప్రస్తుతం కఠిన చర్యల వలన కేవలం 100 ఎకరాలకు తగ్గిందని గిడ్డి సత్యనారాయణ తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను వారికి వివరించడం ద్వారా మంచి మార్గంలో తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోంది. ఈ సందర్భంగా యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం, మద్యం సేవనంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి వారి భవిష్యత్తుకు అవరోధంగా మారతాయని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి అవగాహన కల్పించాలని సూచించారు. మత్తుపదార్థాల వాడకంతో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, దేశ అభివృద్ధికి ఇది అడ్డంకిగా మారుతోందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను దేశం నుండి పూర్తిగా తరిమికొట్టడానికి ప్రజల సహకారం అవసరమని, ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం వీర మరణం పొందిన ఆలమూరు ఎస్సై అశోక్ మరియు కానిస్టేబుల్ బెల్సన్ కి ఘననివాళులర్పించారు

## అమర్‌నాథ్ యాత్రపై పహల్గామ్ ఉగ్రదాడి ప్రభావం

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అమర్‌నాథ్ యాత్రపై ప్రభావం చూపింది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు పది శాతం మేర తగ్గాయి. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా గురువారం ఈ విషయం తెలిపారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు 10.19 శాతం మేర తగ్గినట్లు చెప్పారు. ఏప్రిల్ 22కు ముందు పేర్లు నమోదు చేసుకున్న వారు యాత్రలో పాల్గొనడాన్ని మళ్లీ ధృవీకరించుకోవాలని ఆయన కోరారు. 85,000 మందికిపైగా ప్రజలు అమర్‌నాథ్ యాత్ర చేపట్టాలని భావిస్తున్నారని వెల్లడించారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రదాడి జరుగకముందు 2.36 లక్షల మంది యాత్రికులు అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మనోజ్ సిన్హా తెలిపారు. ఉగ్రదాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించిన తర్వాత రిజిస్ట్రేషన్ నమోదు తగ్గిందన్నారు. అయితే జమ్ముకశ్మీర్ పరిపాలన యంత్రాంగం, భద్రతా దళాలు తీసుకున్న చర్యలు యాత్రికుల్లో విశ్వాసాన్ని పెంచాయని చెప్పారు. దీంతో యాత్ర రిజిస్ట్రేషన్లు మళ్లీ పెరుగుతున్నాయని వివరించారు. మరోవైపు జూలై 3 నుంచి ఆగస్టు 9 వరకు కొనసాగనున్న అమర్‌నాథ్ యాత్ర కోసం పూర్తి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తెలిపారు. బేస్ క్యాంపుల వద్ద మూడు అంచెల భద్రత ఉంటుందని చెప్పారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భద్రతా దళాలు సిద్ధంగా ఉన్నాయని, మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నాయని వివరించారు. ఇతర రాష్ట్రాల్లో హెలికాప్టర్ ప్రమాదాలు, భద్రతా సమస్యలు వంటి అనేక కారణాల వల్ల ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్రకు హెలికాప్టర్ సేవలు నిలిపివేసినట్లు వెల్లడించారు.

## అలకనంద నదిలో పడిన బస్సు.. ఇద్దరు మృతి, 10 మంది యాత్రికులు మిస్సింగ్

**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో యాత్రికులతో వెళ్తున్న ఓ బస్సు అలనకంద నదిలో పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఇంకా పది మంది యాత్రికుల ఆచూకీ తెలియడంలేదు. టెంపో ట్రావెలర్ వాహనంలో వెళ్తున్న భక్తుల బస్సు నదిలో పడినట్లు పోలీసులు వెల్లడించారు. రుద్రప్రయాగ్ నుంచి గౌచార్ మార్గమధ్యంలో ఉన్న బ్రదీనాథ్ జాతీయ రహదారిపై గోల్‌తిర్ గ్రామం వద్ద ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన ప్రదేశానికి రిలీఫ్, రెస్క్యూ బృందాలు చేరుకున్నాయి. నది నుంచి రెండు మృతదేహాలను వెలికితీశారు. రుద్రపయాగ్ దగ్గర ఓ మృతదేహాన్ని గుర్తించారు. గాయపడినవారిలో మహిళలు, పిల్లలు ఉన్నట్లు రెడ్ క్రాస్ సొసైటీకి చెందిన సత్యేంద్ర సింగ్ భండారి తెలిపారు. ప్రమాద సమయంలో టెంపోలో డ్రైవర్‌తో సహా 20 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇవాళ ఉదయం 7.30 నిమిషాలకు ప్రమాదం జరిగింది. భక్తులు బద్రీనాథ్‌కు వెళ్తున్నట్లు సమాచారం. టెంపోలో ఉన్నవారంతా రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ నుంచి చార్‌ధామ్ యాత్రకు వచ్చారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com